

అక్షర కూచిపూడి నృత్యప్రదర్శనలో దృశ్యం

## నవరసభరితం కేళిక కూచిపూడి నృత్యం

**రవీంద్రభారతి, నవంబరు 25 ప్రభాతవార్త :**
ప్రముఖ సాంస్కృతిక సంస్థ శారదా కళాక్షేత్ర ఆధ్వర్యంలో రవీంద్రభారతి ప్రధాన మందిరంలో అత్యంత వైభవోపేతంగా నిర్వహించిన కేళిక-2025 కూచిపూడి నృత్యోత్సవంలో సంస్థకు చెందిన 60మంది విద్యార్థుల కూచిపూడి సోలో నృత్యప్రదర్శనలు నవరసభరితంగా సాగి కళాప్రియులను, హాజరైన అశేష ఔత్సాహిక ప్రేక్షకులను మంత్ర ముగ్ధులను చేశాయి. ముఖ్యంగా చిన్నారి దేవళ్ల అక్షర కూచిపూడి సోలో ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచి ప్రశంసలు అందుకుంది. కూచిపూడి భాగవతులు, యక్షగానం వంటి ఎన్నో ప్రాచీన కళారూపాల్లో నర్తకి స్వయంగాచేస్తూ శాస్త్రీయ సంప్రదాయబద్ధంగా హావభావాల సూక్ష్మతను శ్రద్ధతో అభినయించడం విశేషం. అందులో భామాకలాపంలోని ధర్వులేఖ అంశాన్ని అక్షర గానం-నృత్యం రెండింటినీ ఎంతో సమన్వయం, నైపుణ్యంతో సమర్ధవంతంగా ప్రదర్శించి ఎంతగానో ఆకట్టుకుంది. ఈ కార్యక్రమానికి కళారత్న కె.వి. సత్యనారాయణ, కూచిపూడి గురువు, రచయిత, సినీ నృత్యదర్శకులు, నర్తకి, నటి జ్యోతి రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ఆయా నృత్యప్రదర్శనల్లో పాల్గొన్న కళాకారులను సన్మానించి అభినందించి శుభాశీస్సు లందజేశారు.

హైదరాబాద్ వార్త



# నగరాభివృద్ధికి రూ.300కోట్లు ..



-ప్రతి డివిజన్‌కు
రూ.2 కోట్ల నిధులు కేటాయింపు
-రసాభాసగా సాగిన
జిహెచ్ఎంసి కౌన్సిల్ మీటింగ్
-పారిశ్రామిక భూముల అంశంపై
బిఆర్ఎస్ ఆందోళన
-వందేమాతరం గీతం విషయంలో
బిజెపి వర్సెస్ ఎంఐఎం
-టేబుల్స్‌పైకి ఎక్కి సభ్యుల
ఆందోళన.. మేయర్ ఆగ్రహం



**హైదరాబాద్,నవంబర్ 25,ప్రభాతవార్త:**
గ్రేటర్ హైదరాబాద్‌లోని వివిధ డివిజన్లలో అభివృద్ధి పనుల కోసం ఎదురు చూస్తున్న ప్రజలకు జిహెచ్ఎంసి మేయర్ గద్వాల్‌విజయలక్ష్మీ శుభవార్త చెప్పారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ప్రతీ డివిజన్ కు 2 కోట్ల రూపాయల నిధులు కేటాయిస్తున్నట్లు ప్రకటించారు. మొత్తం 150 డివిజన్ల కు గాను 300 కోట్ల రూపాయలు డివిజన్ అభివృద్ధికి కేటాయించినట్లు తెలిపారు. ఈమేరకు మంగళవారం జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో మేయర్ అధ్యక్షతన కౌన్సిల్ మీటింగ్ నిర్వహించారు. దీనికి కాంగ్రెస్,బిఆర్ఎస్, బిజెపి, ఎంఐఎం కార్పొరేటర్లతోపాటు ఎక్స్‌అఫీషియో సభ్యులతోపాటు ఇటీవల జూబ్లీహిల్స్ నుంచి ఎంఎల్ఏగా ఎన్నికైన నవీన్‌యాదవ్ సైతం హాజరయ్యారు. ఈసందర్భంగా సభ ప్రారంభం కాగానే మేయర్ విజయలక్ష్మీ గత ఏడేళ్లలో జరిగిన అభివృద్ధిని ప్రస్తావిస్తూ ప్రస్తుత పాలకవర్గం పూర్తి పదవీకాలానికి ముగింపు దశలో ఉంది. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో నగర అభివృద్ధికి సరికొత్త దశ,దిశ నిర్దేశించాం. ఈఐదేళ్లలో నగరంలో రోడ్లు, డ్రైనేజ్, ఫ్లైఓవర్, జంక్షన్ ఇంప్రూమెంట్ వంటి ప్రాథమిక సదుపాయాల మరింత విస్తరించాం. అదే విధంగా థీమ్ పార్కులు, అర్బన్ ఫారెస్ట్‌ల ద్వారా పచ్చదనం పెంపునకు ప్రత్యేక కృషి చేశాం. అలాగే పేద, మధ్య తరగతి ప్రజలు, నిరుద్యోగులు, చిరుద్యోగులకు 5 రూపాయల బ్రేక్ ఫాస్ట్, మధ్యాహ్న భోజనం అందిస్తున్నామని స్వయం సహాయక సంఘాల మహిళలకు వడ్డీలేని రుణాలు అందిస్తున్నాని తెలిపారు. అనంతరం చనిపోయిన సభ్యులకు సంతాపం ప్రకటించారు. ఆతర్వాత బిజెపి ఎక్స్‌అఫీసియో సభ్యులు ఎంపి రఘునందన్‌రావు మాట్లాడుతూ వందేమాతరం గీతం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కౌన్సిల్ లో వందేమాతరం గీతాన్ని ఆలపించాలని కోరగా సభ్యులందరూ వందేమాతరం,తర్వాత తెలంగాణ రాష్ట్ర గీతం జయజయహే తెలంగాణ ఆలపించారు. అయితే వందేమాతరం, జయ జయహే తెలంగాణ గీతాల ఆలాపన సమయంలో కుర్చీలో నుంచి కొందరు మజ్లిస్ కార్పొరేటర్లు లేవలేదు. దీనిపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసిన బీజేపీ సభ్యులు జాతీయ, రాష్ట్ర గీతాన్ని ఎంఐఎం సభ్యులు అవమానిచారంటూ ఆందోళనకు దిగారు. దేశంలో ఉండాలంటే వందేమాతరం గీతం పాడాల్సిందే అంటూ నినాదాలు చేశారు. దీనిపై మజ్లిస్ కార్పొరేటర్లు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో బీజేపీ, మజ్లిస్ కార్పొరేటర్ల మధ్య వాగ్వివాదం, తోపులాట జరిగింది. పోటాపోటీగా కుర్చీల పైకి ఎక్కి ఆందోళన చేశారు బీజేపీ, ఎంఐఎం కార్పొరేటర్లు సభజరిగేలా సహకరించాలని కాంగ్రెస్ సభ్యులు కోరారు.

**బిఆర్ఎస్ వర్సెస్ కాంగ్రెస్..**

ఇండస్ట్రియల్ ల్యాండ్ ట్రాన్స్‌ఫర్మేషన్ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ నిరసనకు దిగింది. మేయర్ పోడియం దగ్గర ప్లకార్డులతో బీఆర్ఎస్ సభ్యులు ఆందోళన చేశారు. ఎంత చెప్పినా బీఆర్ఎస్ సభ్యులు వినకపోవడంతో సభను 10 నిమిషాల పాటు వాయిదా వేశారు మేయర్ గద్వాల విజయలక్ష్మి. ఈ క్రమంలో సీఎం డౌన్ డౌన్ అంటూ బీఆర్ఎస్ సభ్యుల పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. బీఆర్ఎస్‌కు పోటీగా సిఎం జిందాబాద్ అంటూ కాంగ్రెస్ సభ్యుల నినాదాలు చేశారు. ఇరు వర్గాల పోటాపోటీ నినాదాలతో కౌన్సిల్ దద్దరిల్లింది. మధ్య వాగ్వాదమే ఎక్కువగా జరుగుతుంటుంది. ఈ విషయంలో నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. కొంత మంది కార్పొరేటర్లు అగౌరవంగా మాట్లాడుతున్నారంటూ అసహనం వ్యక్తం చేస్తున్నారు. కొంతమంది కార్పొరేటర్లు అగౌరవంగా మాట్లాడుతున్నారంటూ డైరెక్ట్ గానే ఫైర్ అయ్యారు. కౌన్సిల్లో హుందాగా, గౌరవంగా మాట్లాడాలని సభ్యులకు సూచించారు. మేయర్‌ను నువ్వు, నిన్ను, నీతోఖి అంటూ ఏకవచనంతో సంభోదించడం ఏంటని ప్రశ్నించారు. కౌన్సిల్ సమావేశంలో కొత్త వారికి మాట్లాడే అవకాశం ఇద్దామన్న మేయర్.. మాట్లాడే అవకాశం ఎవరికి ఇవ్వాలో మేయర్‌గా తానే నిర్ణయం తీసుకుంటానని స్పష్టం చేశారు. ప్రజలు ఈ సమావేశాన్ని ప్రత్యక్షంగా వీక్షిస్తున్నారని సభలో అందరూ హుందాగా మెలుగుతూ ఆదర్శంగా నిలవాలని సూచించారు. ఈసందర్భంగా మేయర్ గద్వాల విజయలక్ష్మి, బీఆర్ఎస్ కార్పొరేటర్ సామల హేమ మధ్య మాటల యుద్ధం నడించింది. మేయర్ కుర్చీకి గౌరవాన్ని ఎలా ఆశిస్తున్నారో..కార్పొరేటర్లకు కూడా అదే విధమైన గౌరవం ఇవ్వాలని హేమ విజ్ఞప్తి చేశారు. గతంలో ఆప్టాల్ కార్పొరేటర్లు అని మేయర్ సంభోదించారంటూ హేమ గుర్తు చేశారు. దీనిపై మేయర్ స్పందిస్తూ తాను అలా అనలేదని సభ్యురాలి ఆరోపణను ఖండించారు. ఆతర్వాత స్పోర్ట్స్,శానిటేషన్, వంటిఅంశాలపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు అధికారులు, కమిషనర్ సమాధానం ఇచ్చారు.

## 27 మున్సిపాలిటీలు జిహెచ్ఎంసిలో విలీనం చేసే ప్రతిపాదనకు కౌన్సిల్ ఆమోదం

ఔటర్ రింగ్ రోడ్ (ఓఆర్ఆర్) పరిధిలోదానిని ఆనుకుని ఉన్న 27 మున్సిపాలిటీలను జిహెచ్ఎంసిలో విలీనం చేయాలన్న ప్రభుత్వ ప్రతిపాదనకు జీహెచ్ఎంసీ సర్వసభ్య సమావేశం ఆమోదం తెలిపింది. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వం పంపిన ప్రీయాంబుల్‌ను కార్పొరేషన్ ముందు జీహెచ్ఎంసీ ఉంచింది.పెరిఫెరల్ మున్సిపాలిటీల్లో అభివృద్ధి వ్యత్యాసాలు, వేగంగా పెరుగుతున్న పట్టణీకరణ ఒత్తిడి వంటి అంశాలను ప్రభుత్వం ప్రస్తావిస్తూ మెరుగైన పౌరసేవలు, సమన్వయిత మెట్రోపాలిటన్ అభివృద్ధి కోసం విలీనం అవసరమని అభిప్రాయపడింది.కాగా ఈప్రతిపాదనలో పెద్ద అంబ ర్‌పేట్, జల్పల్లి, షంషాబాద్, తుర్కయాంజల్, మణికొండ, నర్సింగి, ఆది బాట్ల, తుక్కుగూడ, మేడ్చల్, దమ్మాయిగూడ, నాగారం, పోచారం, ఘట్‌కే సర్, గుండ్లపోచంపల్లి, తూముకుంట, కొంపల్లి, దుండిగల్, బోలారం, తెల్లాపూర్, అమీన్పూర్, బడంగ్‌పేట్, బండ్లగూడ జగీర్, మీర్‌పేట్, బోడుప్పల్, పీరజాదిగూడ, జవహర్‌నగర్, నిజాంపేట్ మున్సిపాలిటీలు ఉన్నాయి.

## మాగంటి అనుచరులతో నాకు ప్రాణహాని

### మాజీ డిప్యూటీ మేయర్ బాబాఫసీయుద్దీన్

**హైదరాబాద్, నవంబర్ 25, ప్రభాతవార్త:**
బోరబండ కార్పొరేటర్, మాజీ డిప్యూటీ మేయర్ ఫసియుద్దీన్ కౌన్సిల్ సమావేశంలో తనకు ప్రాణహాని ఉందంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈసందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడూ మాగంటి గోపీనాథ్ చనిపోయినా ఆయన అనుచరుల నుంచి నాకు ప్రాణహాని ఉంది. మాఇంటికి ఇటీవల వచ్చిన బెదిరింపు లేఖలో నన్ను చంపేస్తామని రాశారు. ఎవరో తెలియని వ్యక్తి పంపిన ఆ లేఖపై పోలీసులు ఇప్పటికే దర్యాప్తు ప్రారంభించినట్లు చెప్పారు.తనను హత్య చేసేందుకు పెద్ద స్థాయిలో కుట్ర జరుగుతోందని బాబా ఆరోపించారు. దానిపై సమగ్ర దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు. నేను, నాకుటుంబం తీవ్ర భయాందోళనలో ఉన్నాం. మాకు పోలీసులు రక్షణ కల్పించాలని కోరారు.ఇటీవల వ్యక్తిగత కారణాలతో ఆత్మహత్యకు పాల్పడిన సర్దార్ మరణాన్ని తనపై మోపే ప్రయత్నం చేశారు. దీనివల్ల రాజకీయంగా తనను దెబ్బతీయాలని కొందరు యత్నిస్తున్నారని ఆరోపించారు.దాంతోపాటు కాంగ్రెస్ పార్టీలో కోవర్టులు ఉన్నారని, వారు అంతర్గతంగా విఘాతం సృష్టిస్తున్నారని బాబా తీవ్రస్థాయిలో విమర్శించారు. జూబ్లీహిల్స్ ఎన్నికలలో నవీన్ యాదవ్‌కు 50 వేల మెజారిటీ రావాల్సింది. అంత మెజారిటీ రాకుండా అడ్డుకున్నది కాంగ్రెస్‌లోని కోవర్టులే అని ఆరోపించారు.

## ర్యాలీగా వచ్చిన బిఆర్ఎస్ సభ్యులు



**హైదరాబాద్, నవంబర్ 25, ప్రభాతవార్త:**
జిహెచ్ఎంసి కౌన్సిల్ సమావేశం ప్రారంభానికి ముందే రభస మొదలైంది. పారిశ్రామిక వాడల భూములను అమ్మేలా రూపొందించిన పాలసీని రద్దు చేయాలంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేటర్లు నిరసన వ్యక్తం చేశారు. జీహెచ్ఎంసీ కార్యాలయానికి నిరసన తెలుపుతూ ర్యాలీగా వచ్చారు. రూ.5 లక్షల కోట్ల విలువైన 9,292 ఎకరాల భూములను అమ్మేస్తూ. రేవంత్ రెడ్డి సర్కార్ దేశంలోనే అతిపెద్ద స్కామ్‌కు తెరలేపిందని ఆరోపించారు. హైదరాబాద్‌లోని ఇండస్ట్రియల్ కారిడార్ భూములను అమ్ముతున్న పాలసీని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలు చేశారు.

## అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జాతీయ మహాసభలు



వివరాలు వెల్లడిస్తున్న ఐద్వా జాతీయ ఉపాధ్యక్షురాలు శ్రీమతి సుధా సుందర రామన్ , సంఘం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు

**చిక్కడపల్లి నవంబర్ 25 ప్రభాతవార్త :** అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ( ఐద్వా ) 14వ జాతీయ మహాసభలు నగరంలో 2026 జనవరి 25వ తేది నండి 28 వ తేది వరకు నిర్వహించబోతున్నట్లు ఐద్వా జాతీయ ఉపాధ్యక్షురాలు సుధా సుందర రామన్ , సంఘం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి వివరించారు. మంగళవారం ఐద్వా కేంద్ర కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నాలుగు రోజులపాటు జరిగే ఈ మహాసభల్లో దేశవ్యాపితంగా మహిళలు ఎదుర్కొనే ప్రధానమైన సమస్యలు చర్చించి, రూపొంచబోయే భవిష్యత్ కార్యాచరణ మహిళా ఉద్యమాలకు దిశనిర్దేశం చేయనున్నది. మహాసభల రిసెప్షన్ కమిటీ ఛైర్మన్ గా శాంతా సిన్హా ఉన్నారు. ఈ మహాసభలకు 26రాష్ట్రాల నుండి ఎన్నికైన 850మంది ప్రతినిధులు హాజరవుతున్నారు. మహాసభల ప్రారంభ సభను ప్రముఖ సినీ నటి రోహిణి ప్రారంభిస్తారు. ఐద్వా జాతీయ నాయకులు బృందాకరత్, పి.కె శ్రీమతి, సుధా సుందర రామన్, మరియం ధావలే, సుభాషిణీ అలీ మొదలైన వారు ఈ మహాసభలలో పాల్గొంటున్నారు. మహిళలపై, బాలికలపై హింసకు వ్యతిరేకంగా నవంబర్25 వ తేది హింసా వ్యతిరేక దినం నుండి డిసెంబర్ 10 మానవ హక్కుల దినం వరకు పలు సెమినార్లు, కార్యక్రమాలు నిర్వహించబోతున్నామని చెప్పారు. సమావేశంలో ఐద్వా రాష్ట్ర అధ్యక్షురాలు ఆర్. అరుణ జ్యోతి, ఉపాధ్యక్షురాలు డి. జ్యోతి, సహాయ కార్యదర్శులు కె ఎన్. ఆశాలత, బి. సరళ, కె. నాగలక్ష్మి, పి. ప్రభావతి, ఎమ్. భారతి ఎమిడి షబానా బేగం పాల్గొన్నారు.

## బిఎస్సీ హోమ్ సైన్స్ కోర్సుల్లో ప్రవేశాలకు కౌన్సిలింగ్

**అత్తాపూర్ నవంబర్ 25,ప్రభాతవార్త :**
ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో బిస్సీ హోమ్ సైన్స్/కమ్యూనిటీ సైన్స్, ఫుడ్ సైన్స్, టెక్నాలజీ కోర్సులకి ఈ నెల 27 వ తేదీన స్పాట్ కౌన్సిలింగ్ ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణా వ్యవసాయ విశ్వ విద్యాలయం అనుబంధంగా ఉన్న సైఫాబాద్ హోమ్ సైన్స్/ కమ్యూనిటీ సైన్స్ కళాశాల లో ఖాళీగా ఉన్న నాలుగేళ్ల బిఎస్సీ హోమ్ సైన్స్ / కమ్యూనిటీ సైన్స్, ఫుడ్ టెక్నాలజీ కోర్సుల్లో ప్రవేశాల కోసం ఈ నెల 27 వ తేదీన స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ వి. విజయలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. ఈఏపిసెట్ 2025 లో అర్హత సాధించి ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఈ స్పాట్ కౌన్సిలింగ్ కి నేరుగా హాజరు కావొచ్చని విజయలక్ష్మి తెలిపారు. 27 వ తేదీ మధ్యాహ్నం హ్నం రెండు గంటల నుంచి రాజేంద్రనగర్ లోని విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో ఈ కౌన్సిలింగ్‌ని నిర్వహించనున్నట్లు విజయలక్ష్మి పేర్కొన్నారు. ఈ కోర్సు పూర్తి చేసిన వారికి మహిళా శిశు సంక్షేమ శాఖలో సిడిపిఓ ఉద్యోగ అవకాశాలు ఉంటాయని అలాగే వైద్య, ఆరోగ్య రంగాలలో డైటీ షియన్ ఉద్యోగాలు లభిస్తాయని, టెక్స్ టైల్స్ తదితర రంగాల్లో ప్రభుత్వ,ప్రయివేటు రంగాలలో మంచి ఉపాధి అవకాశాలు ఉన్నాయని విజయ లక్ష్మి వివరించారు. పూర్తి వివరాలు విశ్వవిద్యాలయం వెబ్ సైట్ లో చూడవచ్చని విజయలక్ష్మి తెలిపారు.

## చరిత్ర, సంస్కృతిని ప్రపంచానికి చాటి చెప్పేలా మహోత్సవం

- పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు
-హైదరాబాద్ హెరిటేజ్ రన్-2026

**మెహిదీపట్నం, నవంబర్ 25, ప్రభాతవార్త :**
హైదరాబాద్ మహానగర అపురూపమైన చరిత్రను, వాస్తు నిర్మాణ వైభవా న్ని, ఉజ్వలమైన స్ఫూర్తిని అతర్జాతీయ వేదికపై ప్రదర్శించడానికి హైదరాబాద్ హెరిటేజ్ రన్ 2026ను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నట్లు పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి ృష్ణారావు ప్రకటించారు. ఈ కార్యక్రమ వివరాల్ని చారిత్రక తారామతి బారామతి వేదికగా మంగళవారం రాత్రి వెల్లడించారు. పర్యాటక, సాంస్క ృతిక (క్రీడలు) శాఖ ఆధ్వర్యంలో రాపిడో టైటిల్ స్పాన్సర్‌గా ఈ చారిత్రక క్రీడా కార్యక్రమం జరుగుతుందని మంత్రి తెలిపారు. ఈవెంట్‌కు తెలంగాణ టూరిజం, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ సహకారం అందిస్తున్నాయని తెలిపారు. హైదరాబాద్ మహానగర వైభవాన్ని, చారిత్రక ప్రాధాన్యతను ప్రపంచానికి చాటి చెప్పేందుకు తారా మతి బారామతి ని వేదికగా ఎంచుకున్నామని చెప్పారు. ఈ హైదరాబాద్ హెరిటేజ్ రన్ కేవలం ఒక పరుగు మాత్రమే కాదు, ఇది క్రీడలు, పర్యాటకం, సాంస్కృతిక గర్వానికి సంబంధించిన మహా వేడుక అని తెలిపారు. చార్మి నార్ నుంచి కుతుబ్ షాహీ సమాధుల వరకు మార్గాన్ని సజీవ వారసత్వ కారిడార్‌గా మారుస్తున్నామని వెల్లడించారు. దీని ద్వారా హైదరాబాద్‌ను వారసత్వ క్రీడా, పర్యాటకానికి ప్రపంచ గమ్యస్థానంగా సుస్థిరం చేయాలనేదే మా లక్ష్యం." అని అన్నారు. హైదరాబాద్ నగర వాసులు, యువత, క్రీడా భిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొని, హైదరాబాద్ హెరిటేజ్ రన్‌ను ఘనంగా విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ ఎండీ క్రాంతి వల్లూరు, హైదరాబాద్ ర్యాపిడో హెడ్ ఉమేష్, తదితరులు పాల్గొన్నారు.




హైదరాబాద్ హెరిటేజ్ రన్ 2026 పోస్టర్ను ఆవిష్కరించిన మంత్రి జూపల్లి కృష్ణారావు...

**హెరిటేజ్ రన్ వివరాలు...**

ఈ ఈవెంట్ ఫిబ్రవరి 1, 2026న జరగనుంది. నగర చరిత్రను ప్రత్యక్షంగా అనుభూతి చెందేలా రూట్ మ్యాప్‌ను సిద్ధం చేశారు. 21కే హాఫ్ మారథాన్ ఐకానిక్ చార్మినార్ వద్ద మొదలై కుతుబ్ షాహీ సమాధుల వద్ద ముగుస్తుంది. మార్గంలో హైకోర్టు, సిటీ కాలేజ్, అసెంబ్లీ, గోల్కొండ కోట, తారామతి బారామతి వంటి ప్రధాన చారిత్రక ప్రదేశాలను చుట్టి వస్తుంది. 5కే, 10కే రన్ చారిత్రక కుతుబ్ షాహీ సమాధుల వద్ద ప్రారంభమై అక్కడే ముగు స్తుంది. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్‌లో వ్యాపారి ఇంట్లో దోపిడి యత్నం

- గుంతకల్లు నుంచి పథకం.. జూబ్లీహిల్స్‌లో అమలు
- డ్రైవర్ అప్రమత్తతతో బెడిసికొట్టిన దోపిడి వ్యవహారం

**జూబ్లీహిల్స్ , నవంబరు 25, ప్రభాతవార్తః**
జూబ్లీహిల్స్‌లో నివసించే ఒక ప్రముక వ్యాపారి ఇంట్లో ఏడుగురు ముఠా దోపిడికి ప్రయత్నం చేశారు. ఇందుకోసం ఆంధ్రప్రదేశ్‌లోని గుంతకల్లు నుంచి పథకం అమలు చేయగా జూబ్లీహిల్స్‌లో దీనిని అమలు చేసేందుకు ప్రయత్నం చేశారు. వ్యాపారి డ్రైవర్ అప్రమత్తం కావడంతో ఈ పథకం బెడిసి కొట్టింది.. ఈ సంఘటనలో దర్యాప్తు చేపట్టిన జూబ్లీహిల్స్ పోలీసులు 48 గంటలు తిరక్కముందే పథకం వేసిన సూత్రధారితోపాటు అతనికి సహకరించిన మరో అయిదుగురు నిందితులను అరెస్ట్ చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలు జూబ్లీహిల్స్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్‌రెడ్డి కథనం ప్రకారం.. జూబ్లీహిల్స్ రోడ్ నంబరు 23 ప్రముక వ్యాపారి అజయ్ అగర్వాల్ నివసిస్తున్నారు. ఆయన ఇంట్లో దాదాపు పాతికేళ్లుగా కారు డ్రైవర్‌గా దయాచంద్(61) పనిచేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని గుంతకల్లు ప్రాంతానికి చెంది యూసుఫ్ గూడ లోని ఒక హాస్టల్‌లో నివసిస్తున్న కిలకటవలి దాదాపీర్(34) సాయి ప్రొఫెషనల్ డిటెక్టివ్ ఏజెన్సీ ద్వారా అగర్వాల్ నివాసంలో కాపలదారుగా పనిచేస్తున్నారు. వీరితోపాటు మరో ముగ్గురు సైతం అక్కడ పనిమనుషులు ఉన్నారు. పనిమనుషులంతా కింది భాగంలో నివసిస్తుండగా, యజమాని ఇంటి పై భాగంలో నివసిస్తున్నారు. ఇదిలా ఉండగా ఈ నెల 23న అర్ధరాత్రి దాటిన తరువాత 12.30 గంటల ప్రాంతంలో అజయ్ అగర్వాల్ 100కు ఫోన్ చేశారు. తన ఇంట్లోకి అయిదుగురు వ్యక్తులు దోపిడి వచ్చి కత్తితో దాడి చేశారంటూ ఫిర్యాదు చేశారు. దీంతో జూబ్లీహిల్స్ పోలీసులు సంఘటనాస్థలానికి చేరుకొని దర్యాప్తును ప్రారంభించారు.



పోలీసులు స్వాధీనం చేసుకున్న కత్తులు, సెల్‌ఫోన్లు

**నిందితులను పట్టిచ్చిన మాస్క్..**

దర్యాప్తు చేపట్టిన జూబ్లీహిల్స్ పోలీసులు సంఘటన జరిగిన ప్రాంతంలో ఒక మాస్క్‌ను మరో చిన్న సంచిని గుర్తించారు. ఇదే సమయంలో అక్కడే ఉన్న కాపలదారు దాదాపీర్‌ను అనుమానించిన పోలీసులు మాస్క్ వాడుతావా అంటూ ప్రశ్నించారు. అవునని సమాధానం చెప్పడంతో అనుమానించిన పోలీసులు అతన్ని అదుపులోకి తీసుకొని విచారించారు. గుంతకల్లులో నివసించే తన స్నేహితుడు మల్లెల సాయికుమార్(27)తో కలిసి తన యజమాని ఇంట్లో దోపిడి చేయాలని దాదాపీర్ పథకం వేశారు. డోన్ ప్రాంతానికి చెందిన ఆటో డ్రైవర్ సంగు కృష్ణకాంత్(35), అన్నమయ్య జిల్లా పీలేరుకు చెందిన క్యాబ్ డ్రైవర్ షేక్ ఇర్ఫాన్ బాషా(33), తిరుపతికి చెందిన డ్రైవర్ టి. నర్సింహా చరణ్(32), గాంధీనగర్ చంద్రబ్‌కుంట ప్రాంతానికి చెందిన కార్మికుడు బీకే చైతన్య(32), డోన్‌కు చెందిన గురుస్వామితో కలిసి దోపిడికి పథకం వేశాడు. సాయికుమార్ సూచన మేరకు వీరంతా ఈ నెల 21న రైలులో నగరానికి వచ్చారు.ఈ నెల 22న రాత్రి సమయంలో దోపిడికి సిద్ధమయ్యారు. అంతా కలిసి యూసుఫ్‌గూడ చెక్‌పోస్టు వద్దకు చేరుకొని అక్కడ ఒక దుకాణంలో తాళ్లు, కత్తులు కొనుగోలు చేశారు. నేరుగా అక్కడి నుంచి అజయ్ అగర్వాల్ ఇంటికి వెళ్లారు. అప్పటికే దాదాపీర్ పథకంలో భాగంగా గేట్లు తెరిచి పెట్టాడు. రాత్రి 10.50 గంటలకు లోపలికి వెళ్లిన అగంతకులు ఇంట్లోకి చొరబడ్డారు. కింది భాగంలో ఉన్న దయాచంద్ గదిలోకి వెళ్లి అతన్ని తాళ్లతో బంధించేందుకు ప్రయత్నించగా అతను గట్టిగా కేకలు వేశాడు. ఈ పెనుగులాటలో దయాచంద్ చేతి వేళ్లకు కత్తి గీసుకుపోయింది. అగంతకులు అంతా అక్కడి నుంచి పరారయ్యారు. పోలీసుల రాక, దాదాపీర్‌ను విచారించడంతో అసలు విషయం బయటపడింది. వీరి వద్ద నుంచి మూడు కత్తులను, అయిదు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు ఇన్‌స్పెక్టర్ వివరించారు.

## తాగునీటితో వాహనం శుభ్రం

- రూ. 10వేలు జరిమానా విధించిన జలమండలి



తాగునీటితో శుభ్రం చేస్తున్న బెంజి కారు

**బంజారాహిల్స్, నవంబరు 25, ప్రభాతవార్త:** తాగునీటి అవసరాల కోసం ఉయోగించే నీటితో బెంజి కారును శుభ్రం చేసిన ఒక వాహనదారుడికి జలమండలి అధికారులు రూ. 10వేలు జరిమానా విధించారు. వివరాల్లోకి వెళితే.. జలమండలి ఎండీ అశోక్‌రెడ్డి మంగళవారం విధుల్లో భాగంగా బంజారాహిల్స్ రోడ్ నంబరు 12 మీదుగా తన కార్యాలయానికి వెళ్తుండగా ఒక బెంజి కారు వాహనదారుడు తన కారును జలమండలి తాగునీటితో శుభ్రం చేయడాన్ని గుర్తించాడు. దీంతో వెంటనే విషయాన్ని స్థానికంగా ఉన్న జలమండలి మేనేజర్‌కు సమాచారం అందించారు. వాహనదారుడికి నోటీసు జారీ చేసి రూ. 10వేలు జరిమానా వేయాలంటూ సూచించారు. కాగా జలమండలి వాటర్ కనెక్షన్ నారాయణ పేరుతో ఉన్నట్లు అధికారులు గుర్తించి అతని తరుపున శేఖర్ అనే వ్యక్తికి తట్టిఖానా జలమండలి అధికారులు నోటీసులను అందించారు. ఈ మేరకు ఆయా జరిమానాను సైతం చెల్లించారు.

## అఖిలభారత రాష్ట్ర ప్రభుత్వాల నాలుగోతరగతి ఉద్యోగుల సమాఖ్య ఉపాధ్యక్షుడుగా దాస్యనాయక్

**నాంపల్లి, నవంబరు 25 ప్రభాతవార్త :** అఖిల భారత రాష్ట్ర ప్రభుత్వాల నాలుగో తరగతి ఉద్యోగుల సమాఖ్య ఉపాధ్యక్షుడుగా తెలంగాణ నాలుగవ తరగతి ఉద్యోగుల సంఘాధ్యక్షుడు దాస్యనాయక్ నియమితులయ్యారు. ఈమేరకు దేశ రాజధాని న్యూఢిల్లీలో తమిళ సంఘం భవన్ వేదికగా ఆల్ ఇండియా రాష్ట్ర ప్రభుత్వాల నాలుగో తరగతి ఉద్యోగుల సమాఖ్య కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఉద్యోగులు దాస్యనాయక్‌ను ఉపాధ్యక్షుడుగా ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. అనంతరం ఆల్ ఇండియా రాష్ట్ర ప్రభుత్వాల నాలుగో తరగతి ఉద్యోగుల సమాఖ్య అధ్యక్షుడు గణేశన్ దాస్యనాయక్‌కి నియామకపత్రం అందజేసి ఎంతగానో అభినందించారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర సంఘానికి నేతృత్వం వహిస్తున్న దాస్యనాయక్ జాతీయస్థాయిలో ప్రతిష్టాత్మక పదవికి ఏకగ్రీవంగా ఎంపిక కావడంపట్ల ఉద్యోగుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. ఈ సందర్భంగా పెద్దసంఖ్యలో ఉద్యోగులు ఆయనను కలిసి అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.

## ఐఎన్‌టిసియుసి జాతీయ అధ్యక్షుడు సంజీవరెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



ఐఎన్‌టిసియుసి జాతీయ అధ్యక్షుడు సంజీవరెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించిన దృశ్యం

**చిక్కడపల్లి నవంబర్ 25 ప్రభాతవార్త :** ఐ ఎన్ టి యూ సి జాతీయ అధ్యక్షుడు, మాజీ రాజ్యసభ సభ్యుడు, వివస్టీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు ఎం.సంజీవ రెడ్డి చిత్రపటానికి మంగళవారం పాలాభిషేకం చేసారు. వివసిటి కార్మికులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చడం జరుగుతుందని వివస్టి వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు, ఐ ఎన్ టి యుసి జాతీయ అధ్యక్షుడు జి సంజీవరెడ్డి అన్నారు.వి ఎస్ టి కంపెనీలో పనిచేసే కార్మికులకు మూడు ఇంక్రిమెంట్లు మంజూరు చేయించిన సందర్భంగా సోమవారం బాగ్లింగంపల్లిలోని వివస్టీ వర్కర్స్ యూనియన్ కార్యాలయంలో యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అడ్వైజర్లు ఆర్డీ చంద్రశేఖర్, కె.రాజు, ప్రధాన కార్యదర్శి, ఎల్ డి పాల్, చీఫ్ వైస్ ప్రెసిడెంట్ జి నాగేష్, డిప్యూటీ జనరల్ సెక్రటరీ ఏ ఆర్ శ్రీనివాస్ యాదవ్, ఉపాధ్యక్షులు రణధీర్ రెడ్డి, సమ్మద్ , కోశాధికారి డి కృష్ణారెడ్డి, ప్రభాకర్, నవీన్, విజయేందర్, రామ్మోహన్, సాయి ప్రసాద్ రెడ్డి, వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.సంజీవరెడ్డి మాట్లాడుతూ కార్మికుల సంక్షేమ లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు.

## జనతానగర్‌లో ఘనంగా అయ్యప్ప స్వామి మహాపడిపూజ



పడిపూజలో పాల్గొన్న వడ్డేపల్లి రాజేశ్వరరావు

**కెపిహెచ్‌బి కాలనీ, నవంబర్ 25, ప్రభాతవార్త :** కూకట్‌పల్లి నియోజకవర్గ పరిధిలోని మూసాపేట్ జనతానగర్‌లో శ్రీ చెరుకు వినాయకుమార్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన అయ్యప్ప స్వామి మహపడి పూజ మహోత్సవం ఎంతో వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు స్థానిక నాయకులు వినయ్ కుమార్ గౌడ్ ఆహ్వానం మేరకు పడిపూజ కార్యక్రమంలో పాల్గొని శ్రీ అయ్యప్ప స్వామి దివ్యదర్శనం గావించారు. వారి ఆత్మీయ ఆహ్వానం మేరకు పూజా కార్యక్రమంలో పాల్గొన్న వడ్డేపల్లి రాజేశ్వరరావుని చెరుకు వినయ్ కుమార్ గౌడ్ కుటుంబ సభ్యులు ఘనంగా సన్మానించారు.

## చిక్కడపల్లి వెంకటేశ్వర స్వామి హుండీ ఆదాయం రూ.27లక్షల 87వేల 735

..లెక్కింపులో భారీగా విదేశీ కరెన్సీ



చిక్కడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి హుండీ లెక్కింపు నిర్వహించిన దృశ్యం

**చిక్కడపల్లి నవంబర్ 25 ( ప్రభాతవార్త :** చిక్కడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి హుండీ లెక్కిపు మంగళవారం ఆలయంలో జరిగింది. ఆలయం వ్యవస్థాపక వంశీయులు జి. రాజేంద్రానాథ్ గౌడ్జి కుమారుడు జి.శ్రీనాథ్ గౌడ్, జి.సువర్ణలత, ఈఓ రామాంజనేయులు సమక్షంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ ఇన్స్పెక్టర్ సురేఖ పర్యవేక్షణలో జరిగింది. మొత్తం 132 రోజులకు గాని రూ.27 లక్షల 87 వేల 735 ఆదాయం లభించింది. ఈ లెక్కింపు లో 120 అమెరికన్ డాలర్లు , 100 యు ఏఈ దేశపు దిర్హామ్స్ , 100 నార్వే దేశపు కరెన్సీ గుర్తించినట్లు ఆలయం అధికారులు వెల్లడించారు. ఆలయం సిబ్బంది, యూనియన్ బ్యాంకు అఫ్ ఇండియా చిక్కడపల్లి శాఖకు చెందిన అధికారులు కూడా పాల్గొన్నారు.

## తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ సదస్సు




బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ అల్ పెన్షనర్లు అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర సదస్సు నిర్వహించిన దృశ్యం

**చిక్కడపల్లి నవంబర్ 25 (ప్రభాతవార్త ) :** బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ అల్ పెన్షనర్లు అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు పి. నారాయణ రెడ్డి, ఉపాధ్యక్షుడు ఎం.జనార్ధన రెడ్డి, ప్రధాన కార్యదర్శి పి.కృష్ణ మూర్తి ఆధ్వర్యంలో పెన్షనర్ల రాష్ట్ర సదస్సు మంగళవారం జరిగింది. సదస్సుకు అసోసియేషన్ అధ్యక్షుడు ఎం.ఎన్.రెడ్డి అధ్యక్షత వహించగా సదస్సులో ఈపీఎస్ పెన్షన్‌మంచి పెన్షన్‌దయ లేదా హక్కు అంశంపై సిబిటి ఈపీఎఫ్ సభ్యుడు ఆర్.కురుమలయం ప్రసంగించారు. పూర్వ శాసనమండలి సభ్యుడు ఎం.వి.ఎస్ శర్మ పెన్షనర్లు ప్రభుత్వానికి భారంగా మారారా" అంశంపై ప్రసంగించారు. అదే విధంగా అల్ ఇండియా స్టేట్ గవర్నమెంట్ ఎంప్లొయిస్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి ఏ.సాయి కుమార్ ఫైనాన్స్ ఆక్ట్ 2025 వాలిడేషన్ అఫ్ పెన్షన్, 8 వ సిపిసి అంశంపై ప్రసంగించగా, ఈ పి ఎస్ పెన్షనర్ల సమస్యలపై ఏ ఐసి సి సి ఈ పిఎఫ్ పి ఏ అధ్యక్ష , ప్రధాన కార్యదర్శి ఎం ధర్మరాజన్, అతుల్ దిగే, సి ఐ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్ .వీరయ్య , తెలంగాణ అల్ పెన్షనర్లు అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు పి. నారాయణ రెడ్డి, ఉపాధ్యక్షుడు ఎం.జనార్ధన రెడ్డి, ప్రధాన కార్యదర్శి పి.కృష్ణ మూర్తి, నరహరి, అరుణ తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో పలు తీర్మానాలను ఆమోదించారు. 8వ వేతన సవరణ కమిషన్ కు సూచించిన నిబంధనల నుండి అభ్యంతరకరమైన, తప్పుదారి పట్టించే పదజాలాన్ని ఉపసంహరించుకోవాలని, వేతన సవరణ కమిషన్ తో జరిగే వేతనం మరియు పెన్షన్ సవరణకు సంబంధించిన అన్ని వర్గులలో పెన్షనర్లను చేర్చాలని స్పష్టంగా ధృవీకరించడంతో పాటు పెన్షనర్ల పెన్షన్ సవరణ హక్కును తిరస్కరించే లేదా నీరుగార్చే ఉద్దేశంతో ఉన్న ఆర్థిక చట్టం 2025లోని నిబంధనలను రద్దు చేయాలని, బ్యాంకు, బస్సూరెన్స్, కోల్ మైన్స్ పెన్షనర్ల పెన్షన్ ని అప్ డేట్ చేయాలని సమావేశం డిమాండ్ చేసింది. ఈపిఎస్ పెన్షనర్లకు కరువుభత్యంతో కూడిన కనీస పెన్షన్ నెలకు రు. 9000లు, కోల్ మైన్ పెన్షనర్లకు రూ. 15 వేలు ఇవ్వాలని, కోవిడ్ కాలంలో రద్దుచేసిన రైలు ప్రయాణ రాయితీలను పునరుద్ధరించాలని, అడిషనల్ క్వాంటం ఆఫ్ పెన్షన్ విషయంలో పార్లమెంట్ స్టాండింగ్ కమిటీ సూచనలను యధాతథంగా అమలు చేయాలని, పెన్షనర్లందరి ఆరోగ్య సంరక్షణ బాధ్యతను ప్రభుత్వమే నిర్వహించాలని, వివిధ పరకాల పేరుతో ఇప్పటికే ఉన్న వైద్య సదుపాయాలను కుదించే ప్రయత్నం చేయరాదని సమావేశం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. పెన్షనర్ల సమస్యల త్వరితగతిన పరిష్కారం పొందే విధంగా రాష్ట్ర గవర్నర్ ను కలిసి వివరిస్తామన్నారు.

## బిసి రిజర్వేషన్లపై సిఎం అఖిలపక్షంతో ఢిల్లీకి వెళ్ళాలి

-28న మేధావులు, ప్రజాసంఘాలతో మీటింగ్
-తెలంగాణా బహుజన కూటమి వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రదీప్‌గౌడ్




సమాశంలో మాట్లాడుతున్న ప్రదీప్‌గౌడ్, వినోద్‌కుమార్, విజెఆర్ నారగోని తదితరులు

**హైదరాబాద్, నవంబర్ 25,ప్రభాతవార్త:** బిసి రిజర్వేషన్లపై రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్షంతో ఢిల్లీకి వెళ్ళాలని లోక్‌సభలో రాహుల్‌గాంధీ మాట్లాడాలని తెలంగాణ బహుజన కూటమి వర్కింగ్ ప్రెసిడెంట్ గాలి వినోద్‌కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ తీగల ప్రదీప్‌గౌడ్ డిమాండ్ చేశారు. బీసీ బిడ్డల ఆశలపై ,అవకాశాలపై మన్ను పోయాలని చూస్తే ఊరుకునేది లేదని అన్నారు.ఈ మేరకు మంగళవారం సోమజిగూడా ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ 42 శాతం రిజర్వేషన్‌ల కోసం రాజకీయ, కుల, ప్రజా, మేధావి సంఘాలతో ఈ నెల 28 న రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించనట్లు తెలిపారు. ముఖ్యమంత్రి తో పాటు అన్ని రాజకీయ పార్టీలను, సంఘాలను , మేధావులను ఈ మీటింగ్ కు ఆహ్వానిస్తామన్నారు. బిసి రిజర్వేషన్లు కోసం రాష్ట్రంలోని బిసి సమాజమంతా ఒక్కటై బిసి రిజర్వేషన్లు సాదిద్దామన్నారు. సర్పంచ్ ఎన్నికల పైన ప్రభుత్వం పునరాలోచన చేయాలని తొందరపడి బీసీల మనోభావాలు దెబ్బతీయద్దన్నారు.50 శాతం సీలింగ్ తొలగిస్తే తప్ప రిజర్వేషన్ పొందలేమని 11 మంది జడ్జిల ధర్మాసనం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడాలన్నారు. ఇదే అంశం పై అఖిలపక్షం తో ఢిల్లీ వెళ్ళాలని 42 శాతం రిజర్వేషన్ కోసం కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ మాట్లాడాలని డిమాండ్‌చేశారు. పార్లమెంట్ లో 240 మంది బిసి ఎంపీలు ఉన్నారని వారు పార్లిమెంట్ ను స్థంబింపజేస్తే సమస్యకు పరిష్కారం దొరుకుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు విజెఆర్ నారగోని , కన్వీనర్ ఈడ శేషగిరి రావు, పాల్గొన్నారు.

## కౌన్సిల్ సమావేశంలో సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీసిన కార్పొరేటర్

**చిక్కడపల్లి నవంబర్ 25 (ప్రభాతవార్త ) :** గాంధీనగర్ డివిజన్ లో ప్రజలెదుర్కొంటున్న సమస్యలపై మంగళవారం జరిగిన జిహెచ్ఎంసి కౌన్సిల్ సమావేశంలో స్థానిక కార్పొరేటర్ పావని వినయ్ కుమార్ నిలదీశారు. డివిజన్ లోని సమస్యలను పరిష్కరించే క్రమంలో జి హెచ్ ఎంసి అధికారులు అవలంభిస్తున్న సోమరితనం,డివిజన్ల అభివృద్ధి పై ఇప్పటివరకు ప్రభుత్వం చూపిన నిరక్ష్యవైఖరి వల్ల సమస్యలు ఎక్కడవేసిన గొంగళి అక్కడే అన్నచందంగా మారిందన్నారు. మేయర్ సమక్షంలో నిర్వహించిన కౌన్సిల్ సమావేశంలో తమదైన శైలిలో ప్రభుత్వాన్ని నిలదీశారు. డివిజన్ లో పారిశ్యుద్ధ సమస్య, రోడ్లు, వెలగని స్ట్రీట్ లైట్స్ తో అంధకారంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. ఎంటమోలజీ వ్యవస్థ పూర్తిగా కనుమరుగైందని. వారానికి ఒకసారి వచ్చే ఫాగ్ సిబ్బంది విధుల కు గైర్హాజరుతో బస్తీలు,కాలనీల ప్రజలు దోమల భారిన పడి విషజ్వరాలు గురవుతున్నారనీ. ప్రజలు ఎన్నుకున్న కార్పొరేటర్లు గా వారి సమస్యలు పరిష్కరించే భాధ్యత తమతో పాటు ప్రభుత్వానికి వుంటుందని .పనిచేయని అధికారుల పట్ల చర్యలు తీసుకొని,డివిజన్ అభివృద్ధికి ప్రభుత్వం సహకరించాలని డిమాండ్ చేసారు.

కౌన్సిల్ సమావేశంలో ప్రభుత్వం తరపున మేయర్ గద్వాల విజయలక్ష్మి ప్రకటించిన డివిజన్ల అభివృద్ధి కొరకు 150 డివిజన్లలో ప్రతి డివిజన్ కు 2 కోట్ల నిధుల కేటాయింపును స్వాగతిస్తున్నామని, ప్రభుత్వం తక్షణమే నిధులు విడుదల చేసి ప్రజల సమస్యల నిర్మూలనకు,డివిజన్ అభివృద్ధికి నిధులు ఉపయోగకరంగా వుండేందుకు జిహెచ్ఎంసి ప్రత్యేక చర్యలు చేపట్టాలని సమావేశంలో సూచించారు.

## గోమతి ఎలక్ట్రానిక్స్ షోరూమ్‌లో అగ్ని ప్రమాదం..

-గుర్తు తెలియని వ్యక్తి మృతి
-షాపు యజమానితో పాటు ఎనిమిది మందికి గాయాలు
-కారు,ఆటో మూడు ద్విచక్ర వాహనాలు దగ్ధం



అగ్ని ప్రమాదం జరిగిన ప్రాంతాన్ని పరిశీలిస్తున్న నగర అదనపు పోలీస్ కమిషనర్ (లా అండ్ ఆర్డర్) తఫ్సీర్ ఇక్బాల్,దక్షిణ మండలం డిసిపి కిరణ్ ఖారే ప్రభాకర్

**చార్మినార్,నవంబరు 25 ప్రభాతవార్త :** హైదరాబాద్ పాతబస్తీ లాల్‌దర్వాజ చౌరస్తాలో సోమవారం రాత్రి గోమతి ఎలక్ట్రానిక్స్ షోరూమ్‌లో భారీ అగ్ని ప్రమాదం జరిగింది.అగ్ని ప్రమాదంలో దాదాపు యాభై సంవత్సరాలు వయస్సు గల గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు.యానభై శాతం కాలిపోయి తీవ్ర గాయాలపాలైన షో రూమ్ యజయాని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా,మిగతా ఎనిమిది మంది ఉస్మానియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.ఈ అగ్ని ప్రమాదంలో షో రూమ్ పూర్తిగా కాలిపోవటంతో లక్షలాది రూపాయల ఎలక్ట్రానిక్స్ వస్తువులు బూడిదై పోయాయి.మొగల్‌పుర పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం రాత్రి జరిగిన గోమతి ఎలక్ట్రానిక్స్ షోరూమ్ అగ్ని ప్రమాదం పాతబస్తీలో తీవ్ర కలకలం సృష్టించింది.మొగల్‌పుర పోలీసులు,స్థానికుల కథనం ప్రకారం...అత్తాపూర్‌కు చెందిన శివకుమార్ బన్సల్ హైదరాబాద్ పాతబస్తీ లాల్‌దర్వాజ చౌరస్తాసమీపంలో ఎన్నో ఏళ్ల నుంచి గోమతి ఎలక్ట్రానిక్స్ షోరూమ్‌ను నిర్వహిస్తున్నాడు.కాగా సోమవారం రాత్రి పదిన్నర గంటల సమయంలో శివకుమార్ షో రూమ్‌లో కూర్చుకున్న సమయంలో షోరూమ్‌లో పెద్ద శబ్దం వచ్చి మంటలు వచ్చాయి.ఒక్క సారిగా మంటలు తీవ్రత పెరగటంతో షోరూమ్‌లో ఉన్న ఎలక్ట్రానిక్స్ వస్తువులకు మంటలు అంటుకున్నాయి.రిఫ్రిజిరేటర్లలోని సిలిండర్లు పేలటంతో మంటలు వ్యాపించాయి.అగ్ని ప్రమాదం జరిగిన గోమతి ఎలక్ట్రానిక్ షో రూమ్‌కుక్లూస్ టీమ్ ఉన్నతాధికారి వెంకన్న,క్లూస్ టీమ్ ఉన్నతాధికారులు,సిబ్బంది వచ్చి నమూనాలు సేకరించారు.నగరఅదనపు పోలీస్ కమిషనర్ లాండ్ అర్డర్ తఫ్సీర్ ఇక్బాల్,దక్షిణ మండలం డిసిపి కిరణ్ ఖారే ప్రభాకర్,అడిషనల్‌డిసిపి మాజిద్.ఛత్రినాక ఏసిపి సిహెచ్ చంద్రశేఖర్‌తో పలువురు పోలీస్ ఉన్నతాధికారులు సంఘటన స్థలానికిచేరుకుని అగ్ని ప్రమాదం ఏలా జరిగింది అన్న విషయాన్ని పరిశీలించారు.ఈ కేసును మొగల్‌పుర పోలీసులు అన్ని కోణాలు నుంచి దర్యాప్తు చేస్తున్నారు.

## నిప్పంటించుకున్న ఘటనలో మరో హిజ్రా మృతి

**జూబ్లీహిల్స్, నవంబరు 25, ప్రభాతవార్త:** బోరబండలో నిప్పంటించుకన్న హిజ్రాల సంఘటనలో మరో హిజ్రా మంగళవారం ఉదయం మృతిచెందింది. దీంతో ఈ సంఘటనలో మృతిచెందిన హిజ్రాల సంఖ్య మూడుకు చేరింది. వివరాల్లోకి వెళితే.. బోరబండ కూడలిలో ఈ నెల 18న హిజ్రాలు పెద్దఎత్తున ఆందోళన నిర్వహించారు. ఒంటిపై పెట్రోల్ పోసుకొని, చేతిలో లైటర్లు పట్టుకొని ఆందోళనకు దిగారు. అకస్మాత్తుగా వారు ఆందోళన నిర్వమిస్తున్న ప్రాంతంలో మంటలు అంటుకోవడంతో ఏడుగురు హిజ్రాలు, బోరబండ ఇన్‌స్పెక్టర్, ఒక మమిళా కానిస్టేబుల్‌కు గాయలయ్యాయి. కాగా తీవ్ర గాయాలపాలైన హిజ్రాలు అఫ్సానా, హీనా ఇప్పటికే మృతిచెందగా నవనీత అనే హిజ్రా మంగళవారం ఉదయం ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందింది. దీంతో ఈ సంఘటనలో మృతిచెందిన వారి సంఖ్య మూడుకు చేరింది. దీనికితోడు మరో ఇద్దరు హిజ్రాల పరిస్థితి ఇంకా విషమంగానే ఉంది. ఇదిలా ఉండగా మృతిచెందిన నవనీత మృతదేహాన్ని తమ కుటుంబ సభ్యులకు అప్పగించారు. మృతదేహంతో కుటుంబ సభ్యులు కర్ణాటకలోని తమ సొంత ప్రాంతానికి బయలుదేరారు. అయితే మెడిలో లీగల్ కేసు కావడంతో శవపంచనామా చేయకుండా మృతదేహాన్ని అప్పగించినట్లు గుర్తించిన బోరబండ పోలీసులు వారి వెంట బయలుదేరారు.

**పోలీసుల తప్పిదమేనా..!**

బోరబండ ఆందోళన చేసిన హిజ్రాలు నిప్పంటుకొని మృతిచెందిన సంఘటనపై పోలీసు ఉన్నతాధికారులు దృష్టి సారించారు. సంఘటన జరిగిన రోజు వివరాలను సేకరిస్తున్నారు. అయితే దాదాపు 50 మందికి పైగా హిజ్రాలు ఆందోళనకు దిగడమే కాకుండా పెట్రోల్ పోసుకొని, చేతిలో లైటర్లు పట్టుకొన్నారు. ఈ విషయాన్ని అక్కడికి చేరుకున్న బోరబండ పోలీసులు గుర్తించారు. అయితే పెట్రోల్ పోసుకున్న వారిపై కనీసంగా నీటిని చల్లకపోవడం, రక్షణ చర్యలు చేపట్టకపోవడం, నిర్లక్ష్యంగా వారిని వదిలివేసినట్లు ఇప్పటికే నిఘా వర్గాలు గుర్తించి ఉన్నతాధికారులకు నివేదికలు పంపినట్లు తెలు స్తుంది. ఈ క్రమంలోనే బోరబండ ఇన్‌స్పెక్టర్, మహిళా కానిస్టేబుల్‌కు గాయాలైనట్లు స్థానికులు చెబుతున్నారు. బోరబండ పోలీసుల నిర్లక్ష్యం కారణంగానే ముగ్గురు హిజ్రాలు మృతి చెందగా మరో ఇద్దరి పరిస్థితి ప్రస్తుతం ఆందోళనకరంగా మారింది. ఈ సంఘటనపై తమకు న్యాయం చేయాలంటూ పలువురు హిజ్రాలు కోరుతున్నారు.

## టిఎన్‌జిఓ సంఘం ఆధ్వర్యంలో గర్భాశయ క్యాన్సర్ అవగాహన సదస్సు




సమావేశంలో మాట్లాడుతున్న టిఎన్‌జిఒ అధ్యక్షులు మారం జగదీశ్వర్,ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్.ఎం.ముజీబ్‌హుస్సేనీ

**బేగంబజార్,నవంబర్ 25ప్రభాతవార్త:** తెలంగాణ నాన్ గజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ హైదరాబాద్‌జిల్లాశాఖ ఆధ్వర్యంలో గర్భాశయ క్యాన్సర్ అవగాహన సదస్సు నిర్వహించారు.హైదరాబాద్ జిల్లాలోవిధులను నిర్వహిస్తున్న మహిళా ఉద్యోగుల కోసం ఎం.ఎన్.జె.క్యాన్సర్ ఆసుపత్రి సహకారంతోగర్భాశయ క్యాన్సర్ అవగాహన,స్కీనింగ్ శిభిరం విజయవంతంఆ నిర్వహించారు. అవగాహన సదస్సును తెలంగాణ నాన్ గజిటెడ్ సెంట్రల్ అధ్యక్షులు మారం జగదీశ్వర్,ప్రధాన కార్యదర్శిడాక్టర్ ఎస్.ఎం. ముజీబ్‌హుస్సేనీలు హైదరాబాద్ జిల్లా యూనియన్‌పే అభినందించారు.మహిళాఉద్యోగులు కుటుంబ భాధ్యతలను,కార్యాలయ పనిని సమర్ధవంతంగా నిర్వహిస్తున్నందున వారి,ఆరోగ్యం ప్రాముఖ్యత గురించి వివరించారు.కలిసి కట్టుగా శిభిరాలు ఉద్యోగుల శ్రేయస్సు కొసమేనని,క్రమం తప్పకుండా వైద్య,పరీక్షలు చేయించుకోవడం ద్వారా మహిళల్లో అనేక వ్యాధులను నివారించవచ్చునని తెలిపారు.నివారణ,చికిత్స కంటే ఉత్తమని ఆయన ఉద్ఘాటించారు.ప్రభుత్వ ఉద్యోగులుగామనం ఆరోగ్యంగా ఉంటనే,ప్రజలకు సమర్ధవంతంగా సేవ చేయగలమని చెప్పారు. అందుకే,ప్రతిఉద్యోగి తమ ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.ఎం.ఎన్.జె క్యాన్సర్ ఆసుపత్రి డాక్టర్ సూర్య, సౌజన్య,స్వాతి, సంకల్పులు స్కీనింగ్ చేశారు.ఈకార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు సుమన్‌కుమార్,కార్యదర్శి కుర్రాడి శ్రీనివాస్,అసోసియేట్ అధ్యక్షులు కస్తూరి వెంకటేశ్వర్లు ,కోశాధికారి ఎం.సత్యనారాయణగౌడ్,డాక్టర్ సూర్య,డిప్యూటి డైరెక్టర్ వసుంధర,కార్యనిర్వాహక అధ్యక్షులు కె.ఆర్.రాజ్‌కుమార్,జిల్లా కార్యవర్గసభ్యులు గీతా,ఖాలేద్ అహ్మద్,శంకర్,ఇ.ఎన్.టి రాజు, వాహెద్,శ్రీధర్ ,శ్రీకాంత్,నరేందర్, శ్రీదేవి,సాహితి, కాంతకుమారి,గీత,నాగిరెడ్డి, వందలాది మంది మహిళలు పాల్గొన్నారు.

## అంతఃసౌందర్య ప్రేమే నిజమైంది

: రాష్ట్ర భాషా సాంస్కృతికశాఖ సంచాలకుడు డా. ఏనుగు నరసింహారెడ్డి



మనసు నీదైనవేళ పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న నరసింహారెడ్డి, చెన్నప్ప, నాళేశ్వరంశంకరం, మిద్దెసురేష్, కమలాకర్‌రెడ్డి తదితర అతిథులు

**రవీంద్రభారతి, నవంబరు 25 ప్రభాతవార్త :** బాహ్య సౌందర్యాన్ని కాకుండా అంతః సౌందర్యాన్ని ప్రేమించడమే నిజమైన ప్రేమకు నిదర్శనమన్న నగ్నసత్యాన్ని ప్రముఖ రచయిత్రి కందాళ పద్మావతి తాను రచించిన మనసు నీదైనవేళ పుస్తకంలో అద్భుతంగా తేల్చిచెప్పారని తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతికశాఖ సంచాలకుడు డా. ఏనుగు నరసింహారెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో హృది ఫౌండేషన్ ఆధ్వర్యంలో రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో ప్రముఖ సాహితీవేత్త ఆచార్య మసన చెన్నప్ప సభాధ్యక్షతన జరిగిన సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన నరసింహారెడ్డి విశిష్ట అతిథులు డా. నాళేశ్వరం శంకరం, ఆచార్య వంగరి త్రివేణి, దివాకర్ల సురేఖామూర్తి, శనిగరం కమలాకర్ రెడ్డి, వేల్పూరి నరసింహాచార్యులు, సాహితీవేత్త మిద్దె సురేష్, సతీష్ తదితరులతో కలిసి జ్యోతిప్రకాసనంచేసి రచయిత్రి కె.పద్మావతి రచించిన మనసు నీదైనవేళ పుస్తకాన్ని ఆవిష్కరించి ప్రసంగించారు. చిన్నప్పటి నుండే కవిత్వాన్ని వ్రాయడం ప్రారంభించిన పద్మావతి తెలుగు ఉపాధ్యాయురాలిగా విధులను నిర్వహించడం గర్వకారణమన్నారు. భవిష్యత్తులో పద్మావతి కలం నుండి మరెన్న సందేశాత్మక రచనలు జాలువారాలని ఆకాంక్షించి ఆమెను ఘనంగా సత్కరించి శుభాభినందనలు తెలిపారు. అధ్యక్షోపన్యాసంలో మసన చెన్నప్ప మనిషిలో ప్రేమతత్వం రోజు రోజుకూ కొరవడడంవల్లే సమాజంలో అనేక అనర్థాలకు దారితీసి అకృత్యాలు చోటుచేసుకుంటున్నాయని వాపోయారు. భ్రష్టుపడుతున్న నేటి సమాజానికి పద్మావతి కవిత్వం ఒక దివ్యావుషధం, దిక్సూచిలా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు.

## తమిళ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడటానికి ఐక్యంగా కృషి

-తెలంగాణ తమిళ సంఘం అధ్యక్షుడు ఎం.కె.బోస్



కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ తమిళ సంఘం అధ్యక్షుడు ఎం.కె.బోస్

**చిక్కడపల్లి నవంబర్ 25 ప్రభాతవార్త :** తమిళ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడటానికి తామంతా ఐక్యంగా ఉంటామని తెలంగాణ తమిళ సంఘం అధ్యక్షుడు ఎం.కె.బోస్ అన్నారు. తెలంగాణ తమిళ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం పురమనై విరుందు వనభోజనం కార్యక్రమాన్ని నిర్వహించారు. నగరంలోని వివిధ ప్రాంతాలలో ఉంటున్న తమిళ కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తమిళ సంస్కృతి, సమాజ ఐక్యత, సాంప్రదాయ పండుగ పద్ధతులతో కార్యక్రమాన్ని నిర్వహించి అందరికి ఆదర్శనంగా నిలిచారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.రాజ్ కుమార్ తదితరులు సంఘం ప్రముఖులు పాల్గొన్నారు.

## అయ్యప్పలకు ఆల్పహారం



అయ్యప్ప గీతాలను ఆలపిస్తున్న దృశ్యం

**అఫ్జల్‌గంజ్,నవంబర్ 25ప్రభాతవార్త:** కార్తీక మాసంలో మాలలను ధరించిన అయ్యప్ప స్వాములకు ప్రతియేటా మాదిరిగానే ఈయేడు కూడా మాగి ప్రభాకర్ ఆధ్వర్యంలో ముందుగా సత్యనారాయణ స్వామి వ్రతం పూజలను చేశారు. అనంతరం అయ్యప్పస్వామి పూజలను నిర్వహించారు.ఓం సాయి భజన మండలి ఆధ్వర్యంలో అయ్యప్పస్వామి భక్తి గీతాలను ఆలపించారు.స్వామి వివేకనంద నగర్ కనక దుర్గమ్మ దేవాలయం ఆవరణ లో అయ్యప్ప స్వాములకు ఆల్పహారం అందచేశారు.

## వాట్ ఏ డే ఆఫ్ జాయ్-క్రిస్మస్ సంగీత విభావరి

**రవీంద్రభారతి, నవంబరు 25 ప్రభాతవార్త :** ప్రముఖ కోరల్ బృందం ద ఫెస్టివల్ కొయర్‌స్టర్స్, హైదరాబాద్ క్రిస్మస్ వేడుకలకు స్వాగతం పలుకుతూ వాట్ ఏ డే ఆఫ్ జాయ్ పేరున క్రిస్మస్ సంగీత విభావరి నిర్వహిస్తోంది. హృదయాలకు హత్తుకునే హార్మోనీస్, భావోద్వేగాలను రేకెత్తించే సుస్వరాల విన్యాసానికి ప్రత్యేకతైన కొయర్‌స్టర్స్‌కి 29 శనివారం రాత్రి రవీంద్రభారతి ప్రధాన మందిరం వేదిక కానుందని నిర్వాహకులు తెలిపారు. సంగీతాభిమానులు ఎంతో ఆదరణతో ఆసక్తితో ఎదురుచూసే వీరి ప్రదర్శనలు క్రిస్మస్ వేడుకల ఉత్సాహాన్ని మరింత పెంచేలా కార్యక్రమాన్ని రూపొందించినట్లు వారు పేర్కొన్నారు. ఈ సంగీత విభావరి క్లాసికల్, సెమీక్లాసికల్, ఆధునిక క్రిస్మస్ సంగీతం, సంప్రదాయ కీర్తనలతో కొంగ్రొత్త సంగీతాంశాలు, కోరల్ హార్మోనీస్, సోలో పార్ట్స్, ఎన్సెంబుల్‌పీస్ తదితర ప్రత్యేకతలతో ప్రేక్షకులను అలరించనున్నాయని వివరించారు. క్రిస్మస్‌లోని ఆనందం, శాంతిని సంగీతం ద్వారా అందరికీ పంచడమే తమ లక్ష్యమని నిర్వాహకులు స్పష్టం చేశారు. ఈ క్రిస్మస్ సంగీత విభావరికి అధిక సంఖ్యలో సంగీతప్రియులు, ఔత్సాహిక ప్రేక్షకులు విచ్చేసి, ఆస్వాదించి విజయవంతం చేయాలని వారు కోరారు.

## రెండేళ్ల చిన్నారికి అరుదైన శస్త్ర చికిత్స

**అడ్డగుట్ట,నవంబర్ 25 ప్రభాతవార్త:** బాబుల్.. హెడ్ డాల్ సిండ్రోమ్ వ్యాధితో బాధపడుతున్న 2 యేండ్ల చిన్నారికి అరుదైన శస్త్ర చికిత్స చేసిన మెడికవర్ ఆసుపత్రి డాక్టర్లు బాబుల్ ..హెడ్ డాల్ సిండ్రోమ్‌తో బాధపడుతున్న 2 యేండ్ల చిన్నారికి ప్రాణాలు కాపాడేందుకు సికింద్రాబాద్ మెడికవర్ ఆసుపత్రి డాక్టర్లు అత్యంత అరుదైన శస్త్రి చికిత్స చేసి ప్రాణాలు రక్షించారు. మంగళవారం ఆసుపత్రి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో న్యూరో సర్జన్ డాక్టర్ రమేష్ మాట్లాడుతూ మెదడులో ద్రవం పేరుకుపోవడం వల్ల కాంప్లెక్ హైడ్రో సెఫలస్ అత్యంత క్లిష్టమైన రకంతో మెదడులోని ద్రవం విడిపోయిన గదుల్లో చిక్కుకుపోయి తీవ్రమైన ఒత్తిడి రావడంతో చిన్నారికి వైద్యపరీక్షలు జరిపి విజయవంతం చేయడం జరిగిందన్నారు. న్యూరో ఎండో స్కోపిక్ సర్జరీతో ఆ పాపకు నూతన జీవనం కల్పించడం జరిగిందని డాక్టర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి ఛీఫ్ అనస్టీటిస్ట్ హెచ్ఓడీ డాక్టర్ భవాని శంకర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పోకిరి కానిస్టేబుల్ అరెస్ట్

**జూబ్లీహిల్స్, నవంబరు 25, ప్రభాతవార్త:** రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తున్న ఒక మహిళా సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌తో అసభ్యంగా ప్రవర్తించిన కానిస్టేబుల్‌ను మధురానగర్ పోలీసులు మంగళవారం అరెస్ట్ చేశారు. మధురానగర్ పోలీసుల కథనం ప్రకారం.. మధురానగర్ పోలీస్ స్టేషన్ ప్రాంతంలో నివసించే ఒక యువతి(26) సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేస్తుంది. ఈ నెల 21న మధురానగర్ ప్రాంతంలో నడుచుకుంటూ వెళ్తుండగా ఒక వ్యక్తి వాహనంపై వచ్చి ఆమెను వెనుక నుంచి తాకుతూ వెళ్లాడు. దీంతో బాధిత యువతి మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు విచారణ చేపట్టిన పోలీసులు స్థానికంగా ఉన్న సీసీటీవీ కెమెరాలను పరిశీలించారు. ఇందులో భాగంగా వాహనంపై వచ్చి అసభ్యంగా ప్రవర్తించింది కార్ హెడ్‌క్వార్టర్‌లో విధులు నిర్వర్తించే ఏఆర్ కానిస్టేబుల్ సాగర్‌గా గుర్తించారు. జవహర్‌నగర్‌లో నివసించే అతను ఆ రోజున జిమ్ ముగించుకొని వస్తూ యువతితో అసభ్యంగా ప్రవర్తించినట్లు పోలీసులు విచారణలో గుర్తించారు. దీంతో అతనిపై కేసు నమోదు చేసి మంగళవారం అరెస్ట్ చేసినట్లు మధురానగర్ పోలీసులు తెలిపారు. కాగా కానిస్టేబుల్‌కు వివాహమై ఇద్దరు పిల్లలున్నారు.

## బసవతారకం ఆసుపత్రి ల్యాబ్ ఉద్యోగిపై కేసు నమోదు

**బంజారాహిల్స్, నవంబరు 25, ప్రభాతవార్త:** బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రికి వచ్చే క్యాన్సర్ రోగులను మోసం చేసి డబ్బులు కాజేసిన ఒక ఉద్యోగిపై బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదైంది. బంజారాహిల్స్ పోలీసుల కథనం ప్రకారం.. బంజారాహిల్స్‌లోని బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రిలో ల్యాబ్ క్లర్క్‌గా పనిచేస్తున్న ప్రశాంత్ ఆసుపత్రికి వచ్చే రోగులకు సంబంధించి తప్పుడు బిల్లులు తయారు చేసి ఇచ్చేవాడు. రోగులు చెల్లించే డబ్బులను తన వ్యక్తిగత ఖాతాలోకి మళ్లించుకొనేవాడు. ఇలా అనేక మంది రోగుల నుంచి డబ్బులు వసూలు చేశారు. ఈ విషయంలో ఆసుపత్రి వర్గాలకు పలు ఫిర్యాదులు అందాయి. దీనికితోడు ఆసుపత్రి వర్గాలు సైతం ఈ విషయాన్ని గుర్తించాయి. దీంతో ఆసుపత్రి ల్యాబ్ అసిస్టెంట్ మేనేజర్ బి. రాధాకృష్ణ బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## జూదస్థావరంపై పోలీసుల దాడి

- ఐదుగురు అరెస్ట్

**బంజారాహిల్స్, నవంబరు 25, ప్రభాతవార్త:** నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్న ఒక జూద కేంద్రంపై బంజారాహిల్స్ పోలీసులు దాడి చేశారు. అయిదుగురు నిందితులతోపాటు నగదును స్వాధీనం చేసుకున్నారు. బంజారాహిల్స్ పోలీసుల కథనం ప్రకారం.. కమలాపురి కాలనీలోని ఒక ఇంట్లో పేకాట ఆడుతున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. దీంతో పోలీసులు ఆయా ఇంటిపై దాడి చేశారు. నిర్వాహకుడు అమ్మజాల సాయిరాం అలియాస్ చరణ్, కేపీహెచ్‌బీకి చెందిన కొంకల్ల రామారావు, కమలాపురి కాలనీకి చెందిన దాసిరెడ్డి మధు, తిమ్మాయిపల్లికి చెందిన నాడెం శ్రీనివాస్‌గౌడ్, నల్గొండలోని వెల్వర్తి గ్రామానికి చెందిన చిమడాల నర్సింగ్‌లను పట్టుకున్నారు.వారి వద్ద నుంచి రూ. 10,400ల నగదును, అయిదు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. వీరిపై గేమింగ్ చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కారు...ఆటో ఢీ

### ఇద్దరు మహిళలకు గాయాలు

**మెహిదీపట్నం, నవంబర్ 25, ప్రభాతవార్త :** కారు ఆటో ఢీ కొనడంతో ఇద్దరు మహిళలకు గాయాలైన సంఘటన గోల్కొండ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. గోల్కొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని తారామతి బారదరి సమీపంలో కారు ఆటో ఢీకొన్నాయి. ఈ సంఘటనలో ఆటోలో ప్రయాణిస్తున్న ఇద్దరు మహిళలకు తీవ్ర గాయాలైనాయి. దీంతో గాయాల పాలైన మహిళలను స్థానిక ఆస్పత్రికి తరలించి చికిత్స నిర్వహిస్తున్నారు. ఈ ఘటనపై బాధితులు ఎలాంటి ఫిర్యాదు చేయకపోవడంతో కేసు నమోదు చేయలేదని గోల్కొండ ఇన్‌స్పెక్టర్ పి సైదులు తెలిపారు.

## అభివృద్ధికి నిధులు పుష్కలం : ఎమ్మెల్యే శ్రీగణేష్



3వ వార్డు అన్నానగర్ బస్తీ పర్యటనలో సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే శ్రీగణేష్

**కంటోన్మెంట్, నవంబర్ 25 ప్రభాతవార్త:** కంటోన్మెంట్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పర్చేందుకు నిధుల కొరత లేదని, ఆయా బస్తీల్లో నెలకొన్న సమస్యల పరిష్కారంపై ఆయా శాఖల అధికారులు ప్రతిపాదనలు పంపిస్తే తక్షణమే నిధులు మంజూరు చేయిస్తానని నియోజకవర్గం ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్ తెలిపారు. మంగళవారం 3వ 3వ వార్డు అన్నా నగర్, అంబేద్కర్ నగర్ బస్తీల్లో విద్యుత్, శానిటేషన్, ఇంజనీరింగ్, రెవెన్యూ అధికారులతో కలిసి పర్యటించి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు వంటి సమస్యలను పరిష్కరించాలని స్థానికులు ఆయన దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం రేవంత్‌రెడ్డి కంటోన్మెంట్ నియోజకవర్గం అభివృద్ధికి ప్రత్యేక నిధులు విడుదల చేశారని వాటి పరిష్కారానికి త్వరిత గతిన అభివృద్ధి పనులు జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాజేశ్ యాదవ్, మహేశ్, ఇటుక గోపి, గిరి, అజ్గర్, శ్రీనివాస్ గౌడ్, జమీల్, స్వర్ణ తదితరులు పాల్గొన్నారు.

## కంటోన్మెంట్ అభివృద్ధికి నిరంతరం కృషి : బానుక నర్మధ



1వ వార్డు సంజీవయ్య నగర్‌లో 6 లక్షల వ్యయంతో రోడ్డు పనులను ప్రారంభిస్తున్న బోర్డు మెంబర్ బానుక నర్మధ

**కంటోన్మెంట్, నవంబర్ 25 ప్రభాతవార్త:** కంటోన్మెంట్ బోర్డు ప్రాంతాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని బోర్డునామినేటెడ్ మెంబర్ బానుక నర్మధ మల్లికార్జున్ తెలిపారు. మంగళవారం 1వ వార్డు సంజీవయ్య నగర్, చిన్నతోకట్ట ప్రాంతాల్లో 6 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణం పనులను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పనులను వేగంతం చేయాలన్నారు. రోడ్లు, డ్రైనేజీ, మంచినీరు వంటి సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు జై.పాల్ రాఖేశ్ సింగ్, దత్తాత్రేయ నామాజీ, కాలనీ ప్రతినిధులు దాసరి అశోక్, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## సుచిరిండియా ఆధ్వర్యంలో 28న 'సంకల్ప్ దివస్'



చిన్నారితో లయన్ కిరణ్

**బంజారాహిల్స్, నవంబరు 25, ప్రభాతవార్త:** సుచిరిండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నవంబర్ 28వ తేదీన సంకల్ప్ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ప్రముక వ్యాపారవేత్త లయన్ డాక్టర్ వై. కిరణ్ తెలిపారు. ప్రతి ఏడాది నవంబర్ 28న సంకల్ప్ దివస్ వేడుకను నిర్వహిస్తామన్నారు. ప్రముఖుల సేవలను గుర్తించి వారిని సంకల్ప్ కిరణ్ పురస్కారంతో సత్కరిస్తామన్నారు. ఈ సంవత్సరం సంకల్ప్ దివస్‌లో "ఫారెస్ట్ మ్యాన్ ఆఫ్ ఇండియా" పద్మశ్రీ జాదవ్ పయెంగ్‌ను సంకల్ప్ కిరణ్ పురస్కారంతో సత్కరిస్తామన్నారు. శిల్పారామంలో నిర్వహించే ఈ వేడుకకి మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్యనాయుడు ముఖ్య అతిథిగా హాజరుకానున్నట్లు వివరించా రు. ఈ కార్యక్రమం ద్వారా ఆపదలో ఉన్న వారిని ఆదుకొని, వారికి మెరుగైన జీవితాన్ని అందించడం, నిత్యావసర వస్తువులను అందిం చడం, అనాథ పిల్లలను, బాల కార్మికులను, పేద విద్యార్థులను గుర్తించి వారి చదువుకి కావాల్సిన సహాయ సహకారాలను అందిస్తామన్నారు.

## విజ్ఞాన జ్యోతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ పట్టాభిషేక వేడుకలు




పట్టాభిషేక వేడుకల్లో పాల్గొన్న వక్తలు

**నిజాంపేట్, నవంబర్ 25, ప్రభాతవార్త**

విజ్ఞాన జ్యోతి ఇన్స్‌టిట్యూట్ ఆఫ్ మేనేజ్ మెంట్ 31వ పట్టాభిషేక వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 239 మంది విద్యార్థులకు మేనేజ్మెంట్ డిప్లొమాలు, పతకాలు ప్రదానం చేశారు. డెలాయిట్, ఆర్ ఎస్ ఎం, టాటా, ఎం ఆర్ ఎఫ్, పెప్సికో, ఆదిత్య బిర్లా గ్రూప్, ఎస్ అండ్ పి గ్లోబల్, అమూల్, పిడబ్ల్యుసి, టి సి ఎస్ వంటి ప్రముఖ సంస్థలు నియామకాల్లో విద్యార్థులు ఉద్యోగ అవకాశాలను పొందారు. ఈ కార్యక్రమానికి ఐఐబి ఆఫ్ ఇండియా సీఈవో వెంకట్ చెంగవల్లి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యలను మాత్రమే పరిష్కరించడం కాక సమాజం, సంస్థలు, మనుషులను పైకి తీసుకెళ్లి నాయకులు ఈ ప్రపంచానికి అవసరమని తెలిపారు. అనంతరం విజ్ఞాన జ్యోతి అధ్యక్షులు డి సురేష్ బాబు మాట్లాడుతూ ప్రపంచం వేగంగా మారుతున్న ఈ దశలో, విద్య ఎప్పటికీ ఆగిపోతని అన్నారు. వినయం అభ్యాసానికి మార్గం చూపుతుందని, సహకారం పురోగతిని నడిపిస్తుందని తెలిపారు. తదనంతరం డైరెక్టర్ డా. భారత్ భూషన్ సింగ్ అకాడమిక్ నివేదికను సమర్పించగా, పట్టాభిషేక కార్యక్రమం విద్యార్థులు వృత్తిపరమైన ప్రమాణ స్వీకారం చేశారు.

## డివిజన్‌లోని పెండింగ్ పనులను పూర్తి చేయండి

### - ఖైరతాబాద్ కార్పొరేటర్ విజయారెడ్డి



డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్‌తో మాట్లాడుతున్న కార్పొరేటర్ విజయారెడ్డి.

**జూబ్లీహిల్స్, నవంబరు 25, ప్రభాతవార్త:** ఖైరతాబాద్ డివిజన్‌లో పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఖైరతాబాద్ డివిజన్ కార్పొరేటర్ విజయారెడ్డి అధికారులను కోరారు. ఖైరతాబాద్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఛాంబర్‌లో డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్, డీఈ చైతన్య, ఏఈ చరణ్‌లతో కలిసి డివిజన్‌లో అపరిశ్కృతంగా ఉన్న సమస్యలను వారి దృష్టికి తీసుకొచ్చారు. ప్రాధాన్యక్రమంలో పనులను పూర్తి చేస్తామని అధికారులు ఆమెకు తెలిపారు.

## పచ్చటి చెట్లను నరికేసి పర్యావరణంకు హాని చేస్తున్నారు

**- మణికొండ బిఆర్‌ఎస్ నాయకుల ఆరోపణ**
**- హైడ్రా, విజిలెన్స్ అధికారులు నిగ్గు తేల్చాలని డిమాండ్**



మణికొండ చిత్రపురి కాలనీ వద్ద చెట్లను నరికిన ప్రాంతాన్ని పరిశీలిస్తున్న బిఆర్‌ఎస్ నాయకుల దృశ్యం.

**నార్సింగి, నవంబర్ 25 ప్రభాతవార్త :** మణికొండలోని చిత్రపురి కాలనీ సమీపంలో 11.ఎకరాల ప్రభుత్వ భూమిలో ఉన్న పచ్చటి చెట్లను నరికేసి పర్యావరణంకు హాని చేస్తున్నారని బిఆర్‌ఎస్ నాయకుల బృందం ఆరోపించింది. గత పదేళ్ల కాలంలో బిఆర్‌ఎస్ ప్రభుత్వం హరితహారం పేరుతో కోట్లాది మొక్కలు నాటి పర్యావరణంను కాపాడిందని, ఈ సర్కారు హయాంలో పచ్చగా ఉన్న చెట్లపై గొడ్డలి వేటు వేయడం జరుగుతుందని బిఆర్‌ఎస్ నాయకుల బృందం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా బిఆర్‌ఎస్ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ మాట్లాడుతూ ఒక్క చెట్టును కొడితేనే వాల్టా చట్టం కింద అరెస్టులు చేస్తున్నారని, ఇంత భారీ ఎత్తున పట్టపగలు వందలాది చెట్లను కొట్టేస్తున్నా ఏ అధికారి స్పందించకపోవడం దారుణమని మండిపడ్డారు. వందలాది పక్షుల గూళ్లను నేలకూల్చారని ఆవేదన వ్యక్తం చేశారు. అటుగా వచ్చిన ఓ వ్యక్తి ఇక్కడ మెట్రో వాటర్ వర్క్స్ తరపున ఎస్టీపి నిర్మాణం చేపడుతున్నామని తెలిపాడని పేర్కొన్నారు. చిత్రపురి కాలనీని హెచ్‌ఎండిఏ మంజూరు చేసిందని, ఆ సమయంలోనే ఎస్టీపి నిర్మాణం చేసుకున్నా, సరైన నిర్వాహణ లేక నిరుపయోగంగా మారిందన్నారు. ఒకవేళ ఉన్నతాధికారులు ఇక్కడ ఎస్టీపి నిర్మాణం చేపడుతున్నా, సరైన పర్యావరణ సమతుల్య పద్దతులను పాటించకపోవడం దురదృష్టకరమన్నారు. ఈ 11.ఎకరాల స్థలంలోని చెట్లను ఎవరు నరికివేస్తున్నారు? ఏ పని కోసం నరికివేస్తున్నారు? అన్న విషయంను విజిలెన్స్ విభాగం, అటవీశాఖ, హైడ్రా అధికారులు సందర్శించి నిగ్గు తేల్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ నాయకులు గుట్టమీది నరేందర్, బొమ్మ ఉపేంద్రనాథ్‌రెడ్డి, అందె లక్ష్మణ్‌రావ్, సంగం శ్రీకాంత్, యాలాల కిరణ్, మొహ్మద్ ఆరిఫ్, జైరాం, బొడ్డు శ్రీధర్, బిందు, దేవి, దస్తగిరి, సముద్రాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

### మానసిక ప్రశాంతతకు దేవుళ్లను పూజించాలి : నాగేశ్



బోయిన్‌పల్లి 7 టెంపుల్స్‌లో పూజలు చేస్తున్న గజ్జెల నాగేశ్, టీ.ఎన్.శ్రీను తదిరులు

**కంటోన్మెంట్, నవంబర్ 25 ప్రభాతవార్త:** మానసిక ప్రాంతతకు దేవుళ్లను పూజించాలని బేవరేజెస్ కార్పొరేషన్ చైర్మన్ గజ్జెల నాగేశ్, బోయిన్‌పల్లి మార్కెట్ మాజీ చైర్మన్ టీ.ఎన్.శ్రీనివాస్‌లు తెలిపారు. న్యూ బోయిన్‌పల్లిలోని 7గుళ్ల దేవాలయం 37వ వార్షికోత్సవ వేడుకల్లో వారు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ నాయకులు పనస సంతోష్, కనకయ్య సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారిని వేడుకుంటే కోరిన కోర్కెలు నెరవేరుతాయి : జెం.ఎం.ఆర్.



7 గుళ్ల దేవాలయంలో పూజలు చేస్తున్న జక్కుల మహేశ్వర్‌రెడ్డి

**కంటోన్మెంట్, నవంబర్ 25 ప్రభాతవార్త:** బోయిన్‌పల్లిలో ప్రసిద్ధిగాంచిన దుర్గామాత దేవాలయం (7గుళ్ల) అమ్మవారిని వేడుకుంటే కోరిన కోర్కెలు నెరవేరుతాయని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డి తెలిపారు. ఆలయం 37వ వార్షికోత్సవ వేడుకలను పురస్కరించుకొని మంగళవారం నిర్వహించిన ప్రత్యేక పూజల్లో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటేశ్ యాదవ్, అల్లం సుభాష్, విష్ణు, బాలు మహేశ్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన సిఆర్‌వైఏ క్రికెట్ లీగ్

### విజేతగా నిలిచిన డిజైన్‌వాల్స్‌జట్టు




గెలుపొందిన జట్టు

**హైదరాబాద్, నవంబర్ 25, ప్రభాతవార్త:** సిఆర్‌వైఏ క్రికెట్ ప్రీమియర్ లీగ్ రెండో సీజన్ విజేతగా డిజైన్‌వాల్స్ నిలిచింది. మంగళవారం హైదరాబాద్‌లో జరిగిన ఫైనల్లో క్రెస్ట్‌వారియర్స్ జెఎంజెపై డిజైన్‌వాల్స్ జట్టు 10 పరుగుల తేడాతో విజయం సాధించింది. టైటిల్ పోరులో తొలుత బ్యాటింగ్ చేసిన డిజైన్‌వాల్స్ 20 ఓవర్లలో 4 వికెట్లకు 195 పరుగులు చేసింది. క్రితార్థ్ తుమ్మ (84), కిరణ్ కుమార్ రెడ్డి తుమ్మ (51) అర్ధ సెంచరీలతో రాణించారు. ఛేదనలో దీరజ్ రెడ్డి (52), అజయ్ రెడ్డి (44) మెరిసినా క్రెస్ట్‌వారియర్స్ నిర్ణీత ఓవర్లలో 7 వికెట్లకు 185 పరుగులే చేసింది. క్రితార్థ్ తుమ్మ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు. గోపు బాలరెడ్డి, సింగరెడ్డి షోరెడ్డి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.

### వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి విరాళం



**నిజాంపేట్, నవంబర్ 25, ప్రభాతవార్త**

నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మధురానగర్ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న అష్టలక్ష్మీ సమేత ఆలయ నిర్మాణం కోసం నిజాంపేటకు చెందిన ప్రణవీ ఇన్ఫ్రా దేవలప్పర్స్ ఎండి ఎం నాగ మురళి కృష్ణ ఆలయ గర్భగుడి నిర్మాణం, ఆలయ శిఖర నిర్మాణం కోసం 3 లక్షలు ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ ధన్ రాజ్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ జంట నగరాలలో అష్టలక్ష్మీ సమేత ఆలయాలు అరుదుగా ఉన్నాయన్నారు. మధురా నగర్ కాలనీలో అష్టలక్ష్మీ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని నిర్మించడం అభినందనీయమని అన్నారు. దాతల సహకారంతో నూతనంగా నిర్మిస్తున్న ఆలయ నిర్మాణం చివరి దశకు చేరుకుందని దాతలు ముందుకు వచ్చి వస్తురూపేనా, ధన రూపేణా సహకరించి ఆలయ నిర్మాణానికి తమ వంతుగా సహకరించాలన్నారు. ఆలయ గర్భగుడి నిర్మాణం, ఆలయ శిఖర నిర్మాణానికి ముందుకు వచ్చి 3 లక్ష ల రూపాయలు విరాళంగా అందజేసిన ఎం.నాగ మురళి కృష్ణను ఆయన అభినందించారు. ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి ఆలయ నిర్మాణంలో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశాడు. ఆలయ నిర్మాణంలో తన వంతు సహకారం అందిస్తానాని, ఆలయ నిర్మాణం పూర్తి చేయడానికి ఒక ప్రణాళికా బద్దంగా ముందుకు వెళ్లాలని ఆలయ కమిటీ సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు జి.విష్ణువర్ధన్ రావు, పి.రాంబాబు, సి హెచ్.లింగయ్య, చలసాని హేమంత్ రావు, ఆర్.ఏ.మద్దయ్య, హన్మంత్ రావు, రామ లక్ష్మారెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు మారుతి స్వామి పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదంలో గాయపడిన వారిని పరామర్శించిన బిసి కమిషన్ చైర్మన్



బిసి కమిషన్ చైర్మన్ జి.నిరంజన్ ఉస్మానియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని పరామర్శిస్తున్న దృశ్యం

**చార్మినార్, నవంబరు 25 ప్రభాతవార్త :** తెలంగాణ వెనుక బడిన తరగతుల కమిషన్ చైర్మన్ జి.నిరంజన్ అగ్ని ప్రమాదం జరిగిన పాతబస్తీ లాల్‌దర్వాజ చౌరస్తాలోని గోమతి ఎలక్ట్రానిక్ షోరూమ్‌ను సందర్శించారు. షో రూమ్‌తో పాటు షో రూమ్ ఆనుకుని ఉన్న దుకాణాలకు అగ్ని ప్రమాదం వల్ల జరిగిన నష్టాన్ని పరిశీలించారు. అనంతరం బిసి కమిషన్ చైర్మన్ జి.నిరంజన్ డిఆర్‌డిఓ కంచన్‌బాగ్‌లోని అపోలో ఆసుపత్రి, ఉస్మానియా ఆసుపత్రులను సందర్శించి అగ్ని ప్రమాదంలో గాయ పడిన వారిని పరామర్శించారు. ఈ అగ్ని ప్రమాదంలో నష్టం చెందిన పరిసర దుకాణాలను ఆదుకోవటంతో పాటు జరిగిన నష్టానికి పరిహారం ఇవ్వాలని, అలాగే పునరుద్దరణకు సహాయం అంంచాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో టిపిసిసి ఎలక్షన్ కమిషన్ కో ఆర్డినేషన్ కమిటి చైర్మన్ పులిపాటి రాజేష్ కుమార్, యాకుత్‌పుర నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కె.రవిరాజ్ పాల్గొన్నారు.

## లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని సిఎం రేవంత్‌కు విజ్ఞప్తి



రౌండ్ టేబుల్ సమావేశంలో ప్రసంగిస్తున్న కె.శ్రీనివాస్‌రెడ్డి. చిత్రంలో దేవులపల్లి అమర్ తదితరులు

**సైఫాబాద్, నవంబరు 25 ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం అమలులోకి తీసుకువచ్చిన నూతన 4 లేబర్ కోడ్‌లను రాష్ట్రంలో అమలు చేయరాదని టియుడబ్ల్యూజె-ఐజెయు ఆధ్వర్యంలో మంగళవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో 'కార్మిక వర్గం-4 లేబర్ కోడ్‌లు' అనే అంశంపై జరిగిన రౌండ్‌టేబుల్ సమావేశం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేసింది. నూతన లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సంయుక్త కార్మిక సంఘాల ఆధ్వర్యంలో బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న ధర్నాలతోపాటు ఇందిరాపార్కు వద్ద కార్మికులు తలపెట్టనున్న 'నిరసన గళం' కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని రౌండ్ టేబుల్ సమావేశం పిలుపునిచ్చింది. ఈ రౌండ్‌టేబుల్ సమావేశానికి టియుడబ్ల్యూజె రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్‌ఆలీ అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిధిగా పాల్గొన్న రాష్ట్ర ప్రెస్ అకాడమీ ఛైర్మన్, ఐజెయు జాతీయ అధ్యక్షుడు కె.శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ కేంద్రం తీసుకువచ్చిన లేబర్‌కోడ్‌లతో కార్మికులతోపాటు వైట్ కాలర్ ఉద్యోగులు పరోక్షంగా తమ హక్కులను కోల్పోయే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధాని నరేంద్రమోదీ కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తూ కనీసం కార్మిక సంఘాల నాయకులతో చర్చించకుండానే లేబర్ కోడ్‌లను అమలు చేయడం దారుణమన్నారు. కోడ్‌లపై ప్రధాన మీడియాలు చర్చలు పెట్టకపోవడం విడ్డూరంగా ఉందనిన్నారు. ఐజెయు స్టీరింగ్ కమిటీ సభ్యుడు దేవులపల్లి అమర్ మాట్లాడుతూ దేశ తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ పేరును శాశ్వతంగా రూపుమాపడానికే నరేంద్రమోదీ అమలు చేసిన 4 లేబర్ కోడ్‌లని ఆరోపించారు. ఈ సమావేశంలో వివిధ కార్మిక, ఉద్యోగ సంఘాల నేతలు పి.వి.కృష్ణరావు, ఆర్‌డి చంద్రశేఖర్, ఎం.డి.యూసఫ్, సూర్యం, ఎస్.ఎల్.పద్మ ప్రసంగించారు.

## ఉస్మానియా యూనివర్సిటీ క్లోజ్డ్ క్యాంపస్ చేయాలి : ఎన్ఎస్‌యుఐ



మాట్లాడుతున్న ఎన్ఎస్‌యూఐ నాయకులు

**తార్నాక, నవంబర్ 25 ప్రభాతవార్త :** ఉస్మానియా యూనివర్సిటీలోకి అనుమతి ఉన్న వారిని మాత్రమే లోనికి రానివ్వాలని ఆదిశగా ఓయూ అధికారులు చర్యలు తీసుకోవాలని ఓయూ ఎన్ఎస్ యూఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఎన్ఎస్‌యూఐ నాయకులు ఎన్ఎస్‌యుఐ మేడ శ్రీను మంగళవారం ఓ.యూలో మాట్లాడుతూ వర్సిటీలో అడ్మిషన్ లేని వ్యక్తులు నిర్వహిస్తున్న సభలు, సమావేశాలు, ర్యాలీలు, ఇతర కార్యక్రమాలకు అనుమతిని నిరాకరించాలని, నిబంధనలు ఉల్లంఘించి కార్యక్రమాలు నిర్వహిస్తే వర్సిటీ అధికారులు చట్టబద్ధంగా చర్యలు తీసుకోవాలన్నారు. వర్సిటీ పరిసర ప్రాంతాల్లో అనుమతి లేకుండా నడిపిస్తున్న కిరాణా షాపులు తక్షణమే మూసివేయాలిని డిమాండ్ చేశారు. వర్సిటీ పరిసర ప్రాంతాల్లో సిగరెట్, పాన్, గుట్కా మద్యపానం అమ్మకాలను పూర్తిగా నిషేధించాలన్నారు. వర్సిటీ పరిసర ప్రాంతాల్లో డ్రైవింగ్ శిక్షణ, సినిమాల షూటింగ్, ఫొటో, వీడియో చిత్రీకరణతో పాటు రీల్స్ చిత్రీకరణను అరికట్టాల్సిన అవసరం ఉందన్నారు. వర్సిటీ పరిసర ప్రాంతాల్లో జంతుబలి నిషేదించాలన్నారు. ఆర్ట్స్ కాలేజీ ముందు జరిగే బర్త్ డే పార్టీలు, బాణాసంచా కాల్చడం పై నిషేధం విధించాలని కోరారు. బయట వ్యక్తులకు లీజుల పేరిట అనుమతి ఇవ్వకూడదన్నారు. వర్సిటీ పరిధిలో విద్యార్థినీ, విద్యార్థులకు బస్సులు, ఎలక్ట్రిక్ కార్స్ అందుబాటులోకి తేవాల్సి అవసరం ఉందన్నారు. ల్యాండ్ స్కైప్‌లోకి బయటి వ్యక్తుల అనుమతిని నిరాకరించి, ఆహ్లాదకర వాతారణాన్ని కాపాడాలన్నారు. బయటి వ్యక్తులు పాల్పడే అసాంఘిక కార్యక్రమాలపై ఉక్కుపాదం మోపాలని ఎన్ఎస్ యుఐ మేడ శ్రీను కోరారు. ఈ సమస్యలపై వర్సిటీలో చదువుకుంటున్న విద్యార్థినీ, విద్యార్థులు స్పందించాలని చెప్పారు. ఈ డిమాండ్ల పరిష్కారం కోసం ఎన్ఎస్‌యుఐ విడతల వారీగా ఉద్యమ కార్యాచరణను చేపడుతుందన్నారు. న్యాయబద్ధమైన పోరాటానికి ఉస్మానియా యూనివర్సిటీలో అడ్మిషన్ కలిగిన విద్యార్థినీ, విద్యార్థులు తమ మద్దతును ప్రకటించాలన్నారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ ఎన్ఎస్‌యుఐ ఓయూ నాయకులు మోహన్ కుమార్ బట్టపోతుల, నిత్య రెడ్డి, అభిలాష్, భూక్యా అనిల్ కుమార్, ఓం ప్రకాష్, అజయ్, పూర్ణ చంద్ర యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇన్ సర్వీసు టీచర్లకు టెట్ మినహాయింపు ఇవ్వాలి



**నిజాంపేట్, నవంబర్ 25, ప్రభాతవార్త**

ఎన్ సి టి ఈ నోటిఫికేషన్ ప్రకారం 2010, ఆగస్టు 23కు ముందు నియామకం అయిన ఉపాధ్యాయులకు టెట్ అవసరం లేదని పేర్కొన్నందున గత 15 సంవత్సరాలుగా టెట్ రాయాలనే ఆలోచన చేయలేదని, టీటీసీ, డి ఈడి, బీ ఈడీ మొదలగు ప్రొఫెషనల్ ఎగ్జామ్స్ పూర్తి చేసి డి ఎస్ సి పరీక్ష రాసి మెరిట్ లో ఎంపికై, ఇప్పుడు ఉపాధ్యాయ వృత్తి చేస్తున్న వారిని ఇప్పుడు ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) రాయలనడం హాస్యాస్పదమని టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు కె జయ సింహ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎం మదన్ రెడ్డిలు పేర్కొన్నారు. మంగళవారం వారు మీడియాతో మాట్లాడుతూ సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) నుండి మినహాయింపు ఇవ్వాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి సీనియర్ టీచర్లకు టెట్ నుండి మినహాయింపునిస్తూ వెంటనే ఈ శీతాకాల పార్లమెంటు సమావేశాలలో చట్టం చేయాలని టీఎస్ యుటిఎఫ్ కుత్బుల్లాపూర్ నాయకులు ఎస్ పురుషోత్తం, కె కుమారస్వామి కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ కుత్బుల్లాపూర్ జిహెచ్ఎం జి. కమల్ సింగ్, శ్రీరాములు, ఖాజా పాషా, మంజుల, ఎ వసంత, శ్రీ వాసవి, సంధ్య, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు సాహిత్యంతో విశిష్ట సేవలందించిన రచయిత్రి సుధాదేవి



రచయిత్రి సుధాదేవి చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న హర్యాన పూర్వ గవర్నర్ బండారు దత్తాత్రేయ

**చిక్కడపల్లి నవంబర్ 25, ప్రభాతవార్త**

తీవ్ర అనారోగ్యంతో ప్రముఖ రచయిత్రి సుధాదేవి మరణించడంతో పుట్టెడు దుఃఖంతో ఉన్న వంశీ సంస్థల అధినేత , భర్త వంశీ రామరాజును హర్యాన పూర్వ గవర్నర్ బండారు దత్తాత్రేయ నల్లకుంట లో పరామర్శించారు. అంతకుముందు సుధాదేవి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. బండారు దత్తాత్రేయ గారు మాట్లాడుతూ సుధాదేవి తెలుగు సాహిత్య రంగంలో విశిష్టమైన సేవలు అందించి, మహిళా రచయితలకు స్ఫూర్తిదాయకంగా నిలిచారని, సామాజిక సమస్యలు, ఆడబిడ్డల విద్య, సాంస్కృతిక విలువల పరిరక్షణ వంటి విషయాలపై వారి రచనలు ప్రభావంతంగా నిలిచాయని, వారి జీవితం మొత్తానికి ఆదర్శప్రాయంగా నిలిచాయని, తెలుగు భాషాభిమానిగా, విలువలతో కూడిన రచయితగా సుధాదేవి పేరు చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తుందని శ్రీ బండారు దత్తాత్రేయ గారు కొనియాడారు.


CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, MEHER UNNISA W/O Syed Abbas Hyder. H.No: D-16, I.Z.M Complex, Sadullah Nagar, Moulaali Hyd-500040. Medchal, T.S. Changed My Name as MEHER UNNISA BEGUM W/o. Syed Abbas Hyder.

★ I, SHAIK MOHAMMED AKBER S/o. Shaik Mohammed Yaseen H.No.18-7-423/3/1/A, Naseeman Nagar, Bhawani Nagar, Hyd. Changed My Name as MOHAMMED AKBER S/o Mohammed Yaseen.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.



తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాద్ మహానగర పాలక సంస్థ
GHMC

'ఇ' ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన

నిట్ నెం. 37/EE-30/SDZ/GHMC/2025-26, తేది: 25.11.2025 'ఇ'ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్ ఫారంపై ప్రచురింపబడింది. https://tender.eprocurement.gov.inకు లాగిన్‌చే వివరాలు చూడవచ్చును. వివరాల యొక్క రోజులు ఈ క్రింద వివరింపబడినవి. నిట్ నం: పైన పేర్కొన్నవి, పనిపేరు: 1) జయంతి, వర్ధంతి సందర్భంలో విగ్రహాల చుట్టువున్న పరిసరాలలో ఏర్పాట్లు చేయుట. 1 పని. 2) కాలిబాట కొరకు పునర్నిర్మాణ పనులు-1పని. 3) ఫుట్ ఓవర్ బ్రిడ్జి యొక్క ఎలివేటర్ మరియు ఎస్కలేటర్ నిర్వహణ మరియు మరమ్మత్తు-1పని. అంచనా మొత్తం లక్షలలో: 38.10. బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ ప్రారంభ తేదీ, సమయం/బిడ్ దాఖలు ముగింపు తేదీ, సమయం: 26.11.2025 మ.12.00గం. నుండి 29.11.2025 మ.12.00గం. వరకు. అధికారి పేరు, చిరునామా, సెల్ నం: శ్రీ సుబ్రమణ్య SVRNRD, EE, సర్కిల్-30, బేగంపేట, సికింద్రాబాద్ జోన్, GHMC. సెల్ నం.: 7331181426/7995468066. తదుపరి వివరాలు https://tender.telangana.gov.in ఇ-ప్రొక్యూర్‌మెంట్ వద్ద చూడవచ్చును.

సం/-. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సర్కిల్-30, బేగంపేట.

DIPR.NO.11416-PP/CL/ADVT/1/2025-26 తేది: 25.11.2025


## పూర్వ విద్యార్థుల కలయిక ఆత్మీయతకు నిదర్శనం

### : కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్

**కుత్బుల్లాపూర్, నవంబరు 25 ప్రభాతవార్త** బాల్యస్మృతులతో కూడిన ఆత్మీయ సమ్మేళనం నవ సమాజ నిర్మాణానికి శ్రీకారమని కుత్బుల్లాపూర్ శాసనసభ్యులు బిఆర్‌ఎస్ ఎల్పి కె.పి.వివేకానంద్ అన్నారు. చింతల్ డివిజన్ ఐడిపిఎల్ చౌరస్తాలోని నవజ్యోతి హైస్కూల్ కరస్పాండెంట్ ఇందిర రవిందర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన పూర్వవిద్యార్థుల సమ్మేళనానికి ఆయనతో కలిసి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 1989-2015అలూమ్ని మీట్ నిర్వహించడం అభినందనీయమన్నారు. పూర్వవిద్యార్థులు వారి వారి అనుభవాలను ఒకరికి ఒకరు పంచుకుని జీవితంలో ఎదిగేందుకు తోడ్పడతాయని సూచించారు. నిరుపేద విద్యార్థులకు ఆర్థిక, విద్యా, ఉద్యోగ అవకాశాల పెరుగుదలకు దోహదపడతాయన్నారు. నవజ్యోతి హైస్కూల్ కరస్పాండెంట్ ఇందిరా మలిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఎంతటి ఉన్నత శిఖరాలకు ఎదిగినా ఒదిగి ఉన్నారన్న సూత్రానికి పాఠశాలల నిర్వహిస్తున్న ఆలూమ్నిమీటన 1989- 2015 మీట్ నిదర్శనమని అభినందించారు. వ్యవస్థాపకులు రవిందర్‌రెడ్డి బొ మ్మూరెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ ఆదిత్య కృష్ణారెడ్డి మలిపెద్ది, ప్రిన్సిపల్ రూపాంజలి బొమ్మిరెడ్డి, అకాడమిక్ ఇంచార్జి రామిరెడ్డి, నాయకులు శాస్త్రి, ప్రధాన కార్యదర్శి సుధాకర్, జల్దా లక్ష్మినాథ్, క్రాంతి యాదవ్, కార్తీక్ గౌడ్, బంటి, బాలునేత, ఇర్ఫాన్, అల్లాఉద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఫిలింనగర్‌లో ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య

**ఫిలింనగర్, నవంబరు 25, ప్రభాతవార్త:** ఇంటర్ చదువుతున్న ఒక మైనర్ బాలిక ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన ఫిలింనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకొంది. ఫిలింనగర్ పోలీసుల కథనం ప్రకారం.. ఫిలింనగర్‌లోని బీజేఆర్‌నగర్‌లో నివసించే బండి శృతి(17) ఇంటర్ రెండో సంవత్సరం చదువుతుంది. సమీపంలో నివసించే సాగర్ అనే యువకుడితో ఆమెకు పరిచయం ఏర్పడింది. కాగా ఇటీవల సాగర్‌కు వివాహం నిశ్చయమైందని, తనకు దూరంగా ఉండాలని విద్యార్థికి సూచించాడు. దీంతో ఇంట్లో ఎవరూ లేని సమయంలో తీవ్ర భావోద్వేగానికి గురైన శృతి ఇంట్లో ఉరిపోసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. జరిగిన సంఘటనపై మృతురాలి తల్లి రాజమ్మ ఫిలింనగర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


BEFORE THE HONOURABLE DERTS RECOVERY TRIBUNAL-II AT HYDERABAD
S.A.No.485 OF 2024

BETWEEN
Mr.Nandika Suman and 5 others ...APPLICANTS
And
1. The Authorized Officer, Shriram Finance Ltd, H.No. 10-3-5/1, Lakshmi Plaza, Beside Shenoy Nursing Home, East Marredpally, Secunderabad-500026 2 OTHERE ...RESPONDENTS/ RESPONDENTS

To
1. Mr. P Jalandhar Rao, S/o, Venkateshwar Rao Aged 45 years, R/o, Aparna Hill Park, Villa No 46, Boulivard, Chanda Nagar Hyderabad 500 049 (R2)
2. Mr. P Raghu Babu, S/o, Mr.Praja Rao, Aged 53 years, R/o, Flat No 401, I Block, Sai Nandanam CBREstates Deepthi srinagar, Madinaguda, Hyderabad (R3)

NOTICE

Please take notice that the above named applicant has filed the above SA and you are arrayed as the Respondent No.2 & 3 in the said proceedings and the matter is posted to 09-01-2026 for your appearance In case you fail to appear, the matter shall be heard in your absence.

By order of the HONOURABLE DEBTS RECOVERY TRIBUNAL-II, 1 FLOOR, TRIVENI COMPLEX, ABIDS, HYDERABAD
Sri ABHAY SINGH & ASSOCIATES ADVOCATES COUNSEL FOR APPLICANT



IN THE COURT OF HON'BLE V ADDL.JUNIOR CIVIL JUDGE RANGA REDDY DISTRICT: AT: L.B.NAGARR
O.S.No. 886 of 2025

BETWEEN:
PONNALA RAJESHWAR RAO & Others ...Plaintiffs
AND
Akula Balamani & Others
All concerned Defendant No.9 Tahasildar, SAROORNAGAR Rev. Mandal, Ranga Reddy District ...Defendants

To,
All Concerned

NOTICE

All the general public are here by informed that the above named plaintiffs filed the above suit to declare them as the Legal heirs of LATE PONNAL @ AKULA YETTAIAH S/O. AKULA NARSAIAH The said suit stands posted to 24.12.2025 at 10.30 A.M. for objections/Claims. If no objections are received on the said date before the Hon'ble Court, the matter will be disposed of in accordance with law.

// By Order of the Court//
M/s. LEGIST LAWFIRM
P.SRIDHAR, K.LAVANYA, ADVOCATES
FLAT NO.201, MYTHRI VISHNU PRIYUM APARTMENTS, EAST YADAV NAGAR ROAD NO.8, ALKAPURI COLONY, HYDERABAD-500035



IN THE COURT OF THE HON'BLE PRL JUNIOR CIVIL JUDGE RANGA REDDY DISTRICT: AT RAJENDRA NAGAR
O.S.No 630 of 2025

Between: -
Malampali Sunitha & others ...Plaintiffs
AND
The Tahsildar Shamshabad mandal and others ...Defendants

NOTICE

To whom so ever it may concern Please take notice that the above-named petitioners filed the above Suit for declaration and to declare the plaintiffs as absolute owners and possessors of suit schedule property against the defendants and the said case is posted to 18-12-2025 for appearance of Defendants.In spite of this notice if you the above name Defendants, fails to appear before the above-mentioned court on 18-12-2024 at 10-30 am either in person or through an advocate . You will be set ex-parte and the Hon'ble court will be passed appropriate orders

(BY ORDER OF THE COURT)

Sd/-
Rohith Kumar Sattu
Advocate



IN THE COURT OF THE HON BLE I SENIOR CIVIL JUDGE CITY CIVIL COURTS AT: HYDERABAD
S.O.P.No: 116 of 2025

Between
5. Ramakrishan
Venkata Subrahmanyan & others ...Petitioners
AND
Punjab National Bank, & another ...Respondents

To,
D3: All Concerned

Take notice that the petitioners have filed the above S.O.P for granting succession certificate to the petitioners in respect of the estate of late: V.Vasantha Lakshmi & V. Ravi Chandran comprising of the schedule securities and the said case is stands posted to 10-12-2025. If any person or persons having any claims, objections if whatsoever, they may appear either in person or through Advocate before the above Hon ble Court on 10-12-2025 at 10-30 A.M. Otherwise the matter will be decided basing on the documents available on record.

SCHEDULE OF SECURITIES -1
Account No: 3160000100258213 holding by Late. V. Vasantha Lakshmi & V. Ravichandran with the Respondent Bank No. 1 for holding value of Rs. 99,66,143.66Ps/

SCHEDULE OF SECURITIES -I
Account No: 532102020040026 holding by Late V. Ravichandran & V Vasantha Lakshmi with the Respondent Bank No: 2 for holding value of Rs. 4,12,061.85Ps/

BY ORDER OF THE COURT
B.RAVI
ADVOCATE
OFF.: Flat No. 16, 1 floor, Surya Apartments, Durga Nagar colony, Punjagutta, Hyderabad.
Cell No. 9642399577

## అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలి

: కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి



అభివృద్ధి పనులను ప్రారంభించి పూజా కార్యక్రమాలను నిర్వహిస్తున్న కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి తదితరులు

**మలక్ పేట, నవంబర్ 25, ప్రభాతవార్త:** అభివృద్ధి పనులను త్వరగా పూర్తిచేయాలని ముసారాంబాగ్ డివిజన్ కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. డివిజన్ లోని గడ్డి అన్నారం బస్తీలో రూ .12 లక్షలతో నిర్మించనున్న రోడ్డు నిర్మాణం పనులను ఆమె ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గడ్డి అన్నారం బస్తీలో సిసి రోడ్డు నిర్మాణం పనులు అన్ని పూర్తి అయ్యాయని వివరించారు .దెబ్బతిన్న రోడ్లు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. అభివృద్ధి పనులలో నాణ్యత ప్రమాణాలను పాటించాలని అధికారులు, సిబ్బందికి సూచించారు. ముసారాంబాగ్ డివిజన్ ను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్స్పెక్టర్ సత్తిరెడ్డి, కాలనీవాసులు సుధీష్, దినేష్, రాజు, పరశురాం నాయక్, ఉమేష్ పాల్గొన్నారు.

## నియోజకవర్గం అభివృద్ధే తన లక్ష్యం: ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



**మన్సూరాబాద్, నవంబరు 25, ప్రభాతవార్త:** నియోజకవర్గంలో ప్రణాళిక ప్రకారం అభివృద్ధి పనులు జరుగుతున్నాయని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి తెలిపారు. మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని జడ్జెస్ కాలనీ కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవం మరియు గణేష్ నగర్ కాలనీ సి.సి.రోడ్డు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో ప్రధాన సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కారం చేయడం జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధే తన లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి,డివిజన్ అధ్యక్షులు జక్కిడి మల్లారెడ్డి,మాజీ అధ్యక్షులు జగదీష్ యాదవ్,టంగుటూరి నాగరాజు,యువ నాయకులు జక్కిడి రఘువీర్ రెడ్డి,యస్దని,రుద్ర యాదగిరి,వెంకన్న పలు కాలనీ అధ్యక్ష,కార్యవర్గ సభ్యులు,నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్రీయ వానర సేన కృషి అభినందనీయం



వానరసేన సభ్యులతో బిజెపి రాష్ట్ర నాయకులు శేఖర్‌జీ

**సైదాబాద్, నవంబరు 25 ప్రభాతవార్త:** దేవాలయాల భూముల పరిరక్షణ కోసం రాష్ట్రీయ వానర సేన చేస్తున్న కృషి అభినందనీయమని బిజెపి రాష్ట్ర నాయకులు పేరాల శేఖర్‌జీ అన్నారు. రాష్ట్రీయ వానరసేన ఆధ్వర్యంలో నిర్వహించిన 'యాగం'కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శేఖర్‌జీ మాట్లాడుతూ హిందు సమాజం సంఘటితం కావాలన్నారు. రాష్ట్రీయ వానరసేన జాతీయ అధ్యక్షుడు నామ్ రామ్‌రెడ్డి మాట్లాడుతూ హిందుత్వ పరిరక్షణ, దేవాలయ భూముల పరిరక్షణ కోసం వానరసేన నిరంతరం పోరాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వానరసేన సంస్థ కార్యకర్తలు పాల్గొన్నారు.

## దివంగత మల్లేశం, చంద్రప్రకాష్ సేవలు గొప్పవి



సంతాప సభలో పాల్గొన్న వంజరి సంఘం నాయకులు

**తార్నాక, నవంబర్ 25 ప్రభాతవార్త :** తెలంగాణ వంజరి సంఘం మాజీ అధ్యక్షులు సాల్వేరు మల్లేశం, మాజీ కార్యవర్గ సభ్యులు తుదుగని చంద్రప్రకాష్ సంతాప సభ తార్నాకలోని సంఘం రాష్ట్ర భవనంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు సంఘం కోసం చేసిన సేవలను కొనియాడారు. అనంతరం వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు కాలేరు నరేందర్, కాందారి వెంకటేష్, ప్రధాన కార్యదర్శి కాలేరు అమరేందర్, కోశాధికారి సాల్వేరు ముత్తయ్య, సలహాదారులు కాలేరు విశ్వనాధమ్, విజయ్ కుమార్, రాజుతో పాటు సంఘం నాయకులు పాల్గొన్నారు.

## సమాజంలో వాసవీ క్లబ్ సేవలు మరువలేనివి : ఉప్పల శ్రీనివాస్ గుప్త



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఉప్పల శ్రీనివాస్ గుప్త.

**వనస్థలిపురం. నవంబర్. 25.ప్రభాతవార్త.**

సమాజంలో వాసవీ క్లబ్ సేవలు మారువలేనివాని టి. పి.సి.సి. ప్రధానకార్యదర్శి,అంతర్జాతీయ ఆర్యవైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త పేర్కొన్నారు. వనస్థలిపురం లోని శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయ ప్రాంగణంలో మంగళవారం జరిగిన వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ ప్రాంతీయ సదస్సు లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న స్థానికి సంస్థలు,గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికల్లో ఆర్యవైశ్యులు పోటీచేయాలని ,రాజకీయంగా ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు.తన సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయన్నారు.స్వప్న హరీష్ వైభవం ,బాలుసా హరిప్రసాద్, బాలుసా స్వప్న ల ఆధ్వర్యంలో జరిగిన ఈ సదస్సు లో అంచురి శ్రీనివాస్,డాక్టర్.సరబు అనంతం తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయంలో ఆర్వో వాటర్ ప్లాంట్ ఏర్పాటు అభినందనీయం

### - రాజ్యసభ సభ్యులు లక్ష్మణ్



గడ్డి అన్నవరం క్షేత్రం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి దేవాలయంలో ఏర్పాటు చేసిన ఆర్వో వాటర్ ప్లాంట్ ను ప్రారంభిస్తున్న రాజ్యసభ సభ్యులు లక్ష్మణ్ తదితరులు

**మలక్ పేట ,నవంబర్ 25, ప్రభాతవార్త:** భక్తుల సౌకర్యార్థం దేవాలయంలో ఆర్వో వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేయడం అభినందనీయమని రాజ్యసభ సభ్యులు కె.లక్ష్మణ్, ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ లు పేర్కొన్నారు. దిల్ షుక్ నగర్ గడ్డి అన్నవర క్షేత్రం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి దేవస్థానంలో వాసవి క్లబ్ హైదరాబాద్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆర్వో వాటర్ ప్లాంట్ ని వారు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సంర్భంగా వారు మాట్లాడుతూ ఆధ్యాత్మిక భావనలతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని పేర్కొన్నారు. వాసవి క్లబ్ హైదరాబాద్ అధ్యక్షులు దేవత శ్రీనివాసరావు మాట్లాడుతూ వాసవి క్లబ్ సేవా కార్యక్రమంలో ఎల్లప్పుడూ ముందు ఉంటుందని, పేదవారికి ఏ అవసరం ఉన్న ముందుండి వారికి సేవ చేయడం జరుగుతుందని వివరించారు. అదేవిధంగా ఆధ్యాత్మిక సేవ కార్యక్రమాలలో కూడా ముందు ఉంటుందని, అన్ని సేవా కార్యక్రమాలలో పాల్గొనడం జరుగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో దేవాలయం చైర్మన్ దేవారం లింగారెడ్డి, గారు దేవాలయ కోశాధికారి వక్క లంక శ్రీనివాసరావు, భాషాపాక సంతోష్ , ప్రొద్దుటూరు కుమారస్వామి, వాసవి క్లబ్ జనరల్ సెక్రెటరీ కేవీ లక్ష్మీనారాయణ, కోశాధికారి చింతల్గట్ శ్రీరామ్ మేడం రాంబాబు, కూన వెంకట గోపాలకృష్ణ, పబ్బతి రవి ప్రసన్న , ప్రొద్దుటూరు వేణుగోపాల్, బీజేపీ నాయకులు లింగాల హరి గౌడ్, రాంరెడ్డి, గడ్డి అన్నారం బీజేపీ అధ్యక్షులు దాసరి ప్రకాష్, సుబ్బారెడ్డి, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## మల్కాజ్‌గిరి అభివృద్ధి సమస్యలు లేవనెత్తిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**నేరెడ్‌మెట్, నవంబర్ 25,ప్రభాతవార్త :** మల్కాజ్‌గిరిలో పెండింగ్‌లో ఉన్న వర్షపు నీటి కాలువలు, రహదారుల విస్తరణ, మురుగునీటి సమస్యలు, చెరువుల పునరుద్ధరణ వంటి పనులకు తక్షణం నిధులు కేటాయించాలని ఆయన జిహెచ్ఎంసి కౌన్సిల్ అధికారులను కోరారు. మంగళవారం జీహెచ్ఎంసీ కౌన్సిల్ సర్వసభ్య సమావేశంలో మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పాల్గొని, నియోజకవర్గంలో అత్యవసరంగా పూర్తి చేయాల్సిన అభివృద్ధి పనులను అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు.. వినాయక్‌నగర్ డివిజన్‌లోని జె.కె. కాలనీలో బాక్స్ కాలువ నిర్మాణానికి అనుమతి ఇవ్వాలంటూ జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్‌కు వినతి పత్రాన్ని వ్యక్తిగతంగా అందజేశారు.అనంతరం జీహెచ్ఎంసీ కార్యాలయం ఎదుట మీడియా పాయింట్ వద్ద సహచర ఎమ్మెల్యేలతో కలిసి నిర్వహించిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. హైదరాబాద్ చుట్టుపక్కల ఉన్న పారిశ్రామిక వాడల ప్రభుత్వ భూములను అమ్మకానికి పెట్టిన హిల్టప్ విధానం వెంటనే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.సుమారు 9,292 ఎకరాలు, దాదాపు రూ. 5 లక్షల కోట్ల విలువైన ప్రభుత్వ భూములను అమ్మకానికి పెట్టి, రాష్ట్ర చరిత్రలోనే అతిపెద్ద భూకబ్జా వ్యవహారానికి తెరలేపిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం నియంతృత్వ విధానాలను తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ప్రజల ఆస్తులను మాఫియాలకు అప్పగించే ఈ అన్యాయాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ అడ్డుకుంటామని స్పష్టం చేశారు.ఈ నిరసనలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేటర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## టిపిసిసి అధ్యక్షులు మహేష్ గౌడ్‌కి కృతజ్ఞతలు తెలిపిన వజ్రేష్ యాదవ్



టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ గౌడ్ సన్మానిస్తున్న మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ , ఉప్పల్ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి, నర్సా రెడ్డి భూపతిరెడ్డి

**బోడుప్పల్ , నవంబర్ 25 ప్రభాతవార్త ;** మేడ్చల్ జిల్లా నూతన అధ్యక్షునిగా నియమితులైన తోటకూర వజ్రేష్ యాదవ్ టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మహేష్ గౌడ్ ఆయనకు అభినందనలు తెలియజేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. పార్టీని బూత్ స్థాయి నుంచి బలపర్చేందుకు కృషి చేయాలని, ప్రజలతో మమేకమై పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు శ్రమించాలని సూచించారు. 2029 లో రాహుల్ గాంధీ ని దేశ ప్రధాన మంత్రిగా చూడాలంటే ప్రతీ కార్యకర్తను చైతన్యవంతం చేస్తూ, సమిష్టిగా కష్టపడి పనిచేయాలని వజ్రేష్ యాదవ్ ని మహేష్ గౌడ్ కోరారు.జిల్లా కాంగ్రెస్ కమిటీకి కొత్త ఉత్సాహం, నూతన దిశ అందించాలని తన సంపూర్ణ సహకారం ఉంటుందని మహేష్ గౌడ్ తెలిపారు.మేడ్చల్ ఇంచార్జ్ మంత్రి దూదిళ్ళ శ్రీధర్ బాబు ని సెక్రెటేరియట్లో మర్యాదపూర్వకంగా కలిసిన తోటకూర వజ్రేష్ యాదవ్ కృతజ్ఞతలు తెలియజేశారు .ఈ కార్యక్రమం లో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి , కూకట్ పల్లి ఇంచార్జ్ బండి రమేష్ ,కుత్బుల్లాపూర్ ఇంచార్జ్ కొలన్ హనుమంత్ రెడ్డి, టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి నర్స రెడ్డి బూపతి రెడ్డి , బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ , మాజీ కార్పొరేటర్లు బొమ్మక్ కళ్యాణ్ కుమార్ , భూక్య సుమన్ నాయక్ పాల్గొన్నారు .

## మురికి కూపాలుగా మారిన చెరువులకు ఎస్‌టిపిల ద్వారా పూర్వకళ తెస్తాం

**మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి**



రూ.46 కోట్లతో జల్‌పల్లిలో మురికి నీటి శుద్ధి ప్లాంట్ నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి

**సరూర్‌నగర్, నవంబర్ 25 ప్రభాతవార్త:** మహేశ్వరం నియోజకవర్గంలో మురికి కూపాలుగా మారుతున్న చెరువుల్లోకి సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ల (ఎస్‌టిపి) ద్వారా శుద్ధి చేసిన నీటిని మళ్ళించి పూర్వకళ సంతరించుకునేలా చర్యలు తీసుకుంటున్నామని మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే పట్లోళ్ళ సబితా ఇంద్రారెడ్డి వెల్లడించారు. నియోజకవర్గంలోని జల్‌పల్లి మున్సిపాలిటీలోనున్న హుందా సాగర్ సమీపంలో రూ.46 కోట్లతో చేపట్టిన 23 ఎంఎల్‌డి సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ (మురికి నీటి శుద్ధి కేంద్రం) పనులకు మంగళవారం శంకుస్థాపన జరిగింది. ఈ సందర్భంగా జలమండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆమె సంబంధిత అధికారులు, జల్‌పల్లి మున్సిపాలిటీకి చెందిన పలువురు మాజీ కౌన్సిలర్లు, నాయకులతో కలిసి ట్రీట్‌మెంట్ ప్లాంట్ ఏర్పాటుకు భూమి పూజ చేసి శ్రీకారం చుట్టారు. అనంతరం మాజీ మంత్రి మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలోనే 2022లో సీవరేజ్ ట్రీట్‌మెంట్ల ప్లాంట్ల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధమైనట్లు గుర్తు చేశారు. ఇందులో భాగంగా రంగారెడ్డి జిల్లాకు మొత్తం 31 ఎస్‌టిపిలు మంజూరు కాగా మహేశ్వరం నియోజకవర్గానికి రూ.141 కోట్ల నిధులతో చేపట్టే నాలుగు ఎస్‌టిపిలు ఆమోదం పొందినట్లు ఆమె వివరించారు. ఈ నేపథ్యంలో మురికికూపాలుగా మారిన చెరువుల్లోకి తిరిగి మురికి నీరు చేరకుండా ఎస్‌టిపిల ద్వారా శుద్ధి చేసిన నీటిని చెరువుల్లోకి మళ్ళించే పనులు చేపడుతున్నామని ఆమె తెలిపారు. ఇదే తరహాలో బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని కూడా నిర్దేశించిన చెరువుల వద్ద అతి త్వరలో సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లు ఏర్పాటు చేయాలని ప్రతిపాదనలు పంపించడం జరుగుతుందని సబితారెడ్డి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ మెట్రో వాటర్‌వర్క్స్ సిజిఎం సుజాత, డిజిఎం రాజ్‌కుమార్, భానుచందర్‌లతో పాటు మాజీ ఎంపిటిసిలు షేక్ అఫ్జల్, యాంజాల జనార్ధన్, మాజీ కౌన్సిలర్లు ఫమీదా అఫ్జల్, శంకర్, పహాడీ మాజీ సర్పంచ్ మిరాజ్‌ఖాన్, నాయకులు హమీద్, సయ్యద్ బదర్, సయ్యద్ హుస్సేన్, సూరెడ్డి సత్తిరెడ్డి, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణులకు ప్రభుత్వ రక్షణ చట్టం కావాలి : బ్రాహ్మణ సంఘం



ఇన్స్పెక్టర్ మహేష్‌కు పిర్యాదు చేస్తున్న బ్రాహ్మణ సంఘం నాయకులు.

**వనస్థలిపురం. నవంబర్. 25.ప్రభాతవార్త**

బ్రాహ్మణుల వేషధారణ, భాషను అవమానపరుస్తూ యూట్యూబ్‌లో అప్లోడ్ చేసిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ వనస్థలిపురం బ్రాహ్మణ సంఘం నాయకులు వనస్థలిపురం ఇన్స్పెక్టర్ మహేష్ కు పిర్యాదు చేసారు.ఇటీవల పల్లవోలు రమణ అనేవ్యక్తి యూట్యూబ్ లోకి ఒ వీడియో ను అప్లోడ్ చేసి,బ్రాహ్మణుల వేషధారణ, పవిత్రమైన యజ్ఞోపవీత ధారణ, సనాతన ధర్మాన్ని అవమానపరుస్తూ డప్పు చంద్ర సంస్కరణ సభలో స్టేజి పై పాట పాడారు.సమాజంలో ఉన్న బ్రాహ్మణులు, వైశ్యులు, క్షత్రియులు ఇతరులు జంధ్యాన్ని ధరిస్తారు. అయితే స్టేజీపై పాడిన పాటలో బ్రాహ్మణులు షర్ట్ ఎందుకు వేసుకోరని, జంధ్యాన్ని ఎందుకు వేసుకుంటారని అవమానపరుస్తూ యావత్ సమాజానికి తప్పుడు సమాచారం పంపుతున్నారని ,దీన్ని తీవ్రంగా ఖండించారు. పాట రాసిన,పాడిన బృందం పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఇన్స్పెక్టర్ ను కోరారు. తెలుగు రాష్ట్రాల లో బ్రాహ్మణ సంఘాలు ఆయా పోలీసు స్టేషన్లలో పిర్యాదు చేయాలని బ్రాహ్మణ ఆర్గనైజేషన్ పర్ సోషల్ సర్వీస్ కోరడం జరిగింది. పిర్యాదు చేసిన వారిలో అసోసియేషన్ గౌరవాధ్యక్షులు చింతపల్లి మంగపతి రావు,అధ్యక్షుడు పోచంపల్లి శ్రీధర్ రావు,కార్యదర్శి నంది రాజు లక్ష్మీనారాయణ,న్యాయవాది రమణా రావు ఉన్నారు.

## గుంతల రోడ్ల సమస్య పరిష్కారానికి చర్యలు : అకారపు అరుణ్



హబ్సిగూడ డివిజన్‌లో సమస్యలు తెలుసుకుంటున్న యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అకారపు అరుణ్ పటేల్ తదితరులు

**ఉప్పల్, నవంబరు 24 ప్రభాతవార్త :** హబ్సిగూడ డివిజన్ మధురానగర్, గణేష్‌నగర్, వాసవినగర్, వెంకట్ రెడ్డినగర్ తదితర ప్రాంతాల్లో గుంతల రోడ్ల సమస్య పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటున్నామని ఉప్పల్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం పలువురు స్థానికులతో కలిసి పలు ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ హబ్సిగూడ పరిధిలోని పురాతన రోడ్ల స్థానంలో కొత్త రోడ్లు వేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. దీనిపై స్థానిక ఎఇ సాయికిరణ్, సూపర్‌వైజర్ రమేష్‌రాదోడ్‌లకు వివరించినట్లు తెలిపారు. త్వరలోనే సమస్య పరిష్కారం అవుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మధురానగర్ కాలనీ ఉపాధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, నరసింహయాదవ్, ప్రధాన కార్యదర్శి జగదీష్, అశోక్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి నగర్ కాలనీ నేతలు యాకాంతరావు, రవీందర్, వేణు, శోభన్,శారధ, ఆకుల సురేష్,రఘు పటేల్, వాసవి నగర్ కాలనీ అధ్యక్షులు శ్రీనివాసాచారి,కిషోర్, ప్రకాష్, రాజేష్, నారాయణరెడ్డి, సిద్ధులు, గణేష్, సంతోష్, శిరీష, వెంకటేష్, రాంరెడ్డి నగర్ కాలనీ ప్రధాన కార్యదర్శి రాకేష్, భాను, రాములు, నవీన్, వెంకటేష్ పాల్గొన్నారు.

## కొత్తపేట అభివృద్ధి పనులను పరిశీలించిన జోనల్ కమిషనర్



కాలనీలో పర్యటిస్తున్న హేమంత్‌కేశవ్‌పాటిల్, పవన్‌కుమార్

**ఎల్.బి.నగర్, నవంబర్ 25 ప్రభాతవార్త:** జోనల్ కమిషనర్ హేమంత్‌కేశవ్ పాటిల్ కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయకోటి పవన్‌కుమార్‌తో కలిసి సోమవారం కొత్తపేట డివిజన్లోని వివిధ అభివృద్ధి పనులను పరిశీలించారు. రూ.5కోట్లతో నిర్మాణం అవుతున్న ఎస్ఆర్ఎల్ కాలనీ స్టార్మ్‌వాటర్ పైప్‌లైన్ పనులను పరిశీలించి అత్యంత వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు ఇబ్బంది కలగకుండా పనులు త్వరగా పూర్తయ్యేలా చూడాలని సూచించారు. కార్పొరేటర్ వినతి మేరకు స్ట్రాంవాటర్ పనులు పూర్తయిన వెంటనే సిసి రోడ్ కోసమై నిధులు మంజూరు చేస్తామని కమిషనర్ హామీ ఇచ్చారు. ఎస్బిహెచ్ కాలనీలో కాలినడకన పూర్తిగా దెబ్బతిన్న రోడ్లు పరిశీలించి వాటిని త్వరలోనే పూర్తి స్థాయిలో బిటి రోడ్డు గురించి నిధులు మంజూరు చేసి త్వరలో పనులు ప్రారంభిస్తామని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న కమర్షియల్ టాక్స్ కాలనీ కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు సంబంధించిన రూ.15లక్షల నిధులను విడుదల చేసి, కమ్యూనిటీ హాల్ త్వరగా అందుబాటులోకి తీసుకురావడానికి పనులు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అధికారులు, కాలనీ ప్రతినిధులు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## పారిశ్రామిక వ్యర్థజలాలు వర్షపునీటి ప్రవాహాల్లోకి చేరకుండా తక్షణం చర్యలు తీసుకోవాలి



జోనల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న అరుణసురేందర్‌యాదవ్

**ఎల్.బి.నగర్, నవంబర్ 25 ప్రభాతవార్త:** నాగోల్ డివిజన్ పరిధిలోని సెవెన్‌హిల్స్ కాలనీ, హిమాపురికాలనీ, ద్వారకానగర్, డిపి నగర్, సౌత్‌ఎండ్‌పార్క్ పరిసర ప్రాంతాల్లో వేలాదిమంది కుటుంబాలను ప్రభావితం చేస్తూ నెలకొన్న ప్రజారోగ్యం, పర్యావరణ అత్యవసర పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించిన నాగోల్ కార్పొరేటర్ చింతల అరుణసురేందర్‌యాదవ్ కాలనీవాసులతో కలిసి ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్‌కేశవ్ పాటిల్ ను కలిసి సమస్యను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని వినతి పత్రాన్ని అందజేశారు. ప్రస్తుతం రసాయనికంగా కలుషితమైన చెరువు నీటిని నేరుగా నాళాల్లోకి పంపించడం వల్ల తీవ్ర ప్రమాదం ఏర్పడిందని, మురుగునీరు, పారిశ్రామిక వ్యర్థజలాలు వర్షపు నీటి ప్రవాహాల్లోకి చేరకుండా తక్షణం చర్యలు తీసుకోవాలని కోరారు. కాలనీలకు శాశ్వత పరిష్కారం కనుగొనడానికి పెండింగ్‌లో ఉన్న బాక్స్ డ్రైన్ డెవలప్మెంట్, ఎస్టిపి పనులను వెంటనే వేగవంతం చేయాలని, సమస్య పరిష్కారం అయ్యే వరకు సంబంధిత శాఖలు నిరంతర పర్యవేక్షణ కొనసాగించేలా చర్యలు చేపట్టాలన్నారు.ఏడు కాలనీలు తీవ్రంగా ప్రభావితమవుతున్న ఈ డ్రైనేజీ రసాయన కాలుష్యాన్ని అరికట్టడానికి అత్యవసర చర్యలు తీసుకోవాలని జోనల్ కమిషనర్‌కు విజ్ఞప్తి చేశారు.

## జనప్రియ కాలనీ సమస్యలు పరిష్కరించాలని వినతి



పవన్‌కుమార్‌కు వినతిపత్రం అందజేస్తున్న కాలనీవాసులు

**ఎల్.బి.నగర్, నవంబర్ 25 ప్రభాతవార్త:** జనప్రియకాలనీలో పేరుకుపోయిన సమస్యలు పరిష్కరించే విధంగా అవసరమైన చర్యలు చేపడతామని కొతపేట డివిజన్ కార్పొరేటర్ నాయికోటి పవన్‌కుమార్ పేర్కొన్నారు. కొత్తపేట డివిజన్ సత్యనగర్ జనప్రియ అసోసియేషన్ నూతనంగా ఎన్నికైన సబ్యులు పలు సమస్యలను కార్పొరేటర్ దృష్టికి తీసుకువెళ్లి వాటిని పరిష్కరించాలని వినతి పత్రాన్ని అందజేశారు. స్ట్రీట్‌లైట్ల లోపాలు, వాకింగ్‌ట్రాక్, కుక్కలబెడద, మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. అందుకు స్పందించిన కార్పొరేటర్‌చెడిపోయిన స్ట్రీట్‌లైట్లను వెంటనే మరమ్మతు చేయిస్తామని,వాకింగ్‌ట్రాక్ పునరుద్ధరణకు చర్యలు తీసుకుంటామని, కుక్కల సమస్యపై వెటర్నరీ టీమ్‌ను వెంటనే పంపించి చర్యలు చేపడతామని హామీఇచ్చారు.ఈ కార్యక్రమంలో జనప్రియ అసోసియేషన్ ప్రతినిధులు శ్రీనివాస్‌రావు, కృష్ణకిషోర్, ప్రసాద్‌శర్మ, బాలరాజు, ఉదయభాస్కర్, బిజెపి నాయకులు మంచి రాజేష్‌కుమార్, సుందర్‌నారాయణ, నాయకోటి ప్రదీప్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రామంతాపూర్‌లో విద్యుత్‌శాఖ అధికారుల బస్తీబాట



రామంతాపూర్ లక్ష్మీనారాయణకాలనీలో బస్తీ బాట కార్యక్రమంలో పాల్గొన్న విద్యుత్ ఎడిఇ రవీందర్, ఎఇ కిరణ్, మార్నేనీ పణీందర్ తదితరులు

**రామంతాపూర్, నవంబరు 24 ప్రభాతవార్త :** రామంతాపూర్ లక్ష్మీనారాయణకాలనీలో మంగళవారం విద్యుత్ శాఖ అధికారులు బస్తీ బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఎడిఇ రవీందర్, ఎఇ కిరణ్‌కుమార్‌రెడ్డి, బిజెపి డివిజన్ అధ్యక్షుడు మార్నెని పణీందర్, పలువురు కాలనీ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎడిఇ రవీందర్ మాట్లాడుతూ బస్తీబాట కార్యక్రమంలో విద్యుత్ సమస్యలు అక్కడికక్కడే పరిష్కారం చేస్తున్నామని తెలిపారు. ప్రతి కాలనీలో పర్యటించి విద్యుత్ సమస్యలు తెలుసుకుంటున్నామని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. ప్రజలు తమ ఫిర్యాదులను నేరుగా అధికారులను కలిసి ఇవ్వవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా స్థానికులు పలు సమస్యలు విన్నవించారు. ఈకార్యక్రమంలో బిజెపి డివిజన్ ఉపాధ్యక్షుడు బస్వరాజు, సీనియర్ నాయకులు బొడ్డు రవీందర్, రఘు, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ డివిజన్ సమస్యలపై కమిషనర్ రాజుకు వినతి



ఉప్పల్ డివిజన్ సమస్యలపై డిప్యూటి కమిషనర్‌కు విన్నవిస్తున్న బిజెపి డివిజన్ సీనియర్ నేతలు

**ఉప్పల్, నవంబరు 24 ప్రభాతవార్త :** ఉప్పల్ డివిజన్‌లో నెలకొన్న పలు సమస్యలను మంగళవారం పలువురు బిజెపి నేతలు డిప్యూటీ కమిషనర్ రాజును కలిసి విన్నవించారు. బిజెపి సీనియర్ నేతలు మహంకాళి లక్ష్మణ్, గొంగులూరి శ్రీనివాస్ శర్మ, రావుల బాలకృష్ణగౌడ్, బొంగు రమేష్‌గౌడ్, రెడ్డిగారి దేవేందర్‌రెడ్డి,ఎల్లగొని ప్రకాష్ గౌడ్, వర్కల రాజేందర్ గౌడ్, సింగారం కార్తీక్, ఈదులకంటి నవీన్ గౌడ్, అజయ్ గుప్తా తదితరుల ఆధ్వర్యంలో పల సమస్యలను విన్నవించారు. డివిజన్ పరిధిలో పలు చోట్ల తవ్వి వదిలేసిన రోడ్ల వల్ల డ్రైనేజీ సమస్యలతో ఇబ్బంది పడుతున్నారని, అత్యవసర పరిస్థితులలో అంబులెన్స్ కూడా రాలేని పరిస్థితి ఉందన్నారు. దీనిపై కమిషనర్ రాజు స్పందించి వెంటనే మున్సిపల్ ఇంజనీర్ హరిలాల్, డిఇ వెన్నెలగౌడ్‌లను పిలిచి వెంటనే పరిష్కరించాలని సూచించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు బిజెపి నేతలు పాల్గొన్నారు.

## చిన్న చెరువు గుర్రపు డెక్క తొలగించాలి



రామంతాపూర్ చిన్న చెరువు గుర్రపు డెక్క సమస్యలపై జీహెచ్ఎంసి ముందు నిరసన వ్యక్తం చేస్తున్న కార్పొరేటర్ శ్రీవాణి తదితరులు

**రామంతాపూర్, నవంబరు 24 ప్రభాతవార్త :** రామంతాపూర్ చిన్న చెరువు సమస్యలపై మంగళవారం స్థానిక కార్పొరేటర్ బండారు శ్రీవాణి జిహెచ్ఎంసి సమావేశంలో లేవనెత్తారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ రామంతాపూర్ చిన్న చెరువు గుర్రపు డెక్క, చెత్తాచెదారంతో మురుగునీటితో తయారైందని, చెరువులో చేపలు చనిపోతున్నాయని విన్నవించారు. చెరువు చుట్టూ దుర్గంధం నెలకొందని, చెరువు గుర్రపు డెక్క కారణంగా మరో క్రికెట్ స్టేడియం మైదానంలా కనిపిస్తుందని ఆమె విన్నవించారు. ప్రజా సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, దీనిపై ఆందోళన తీవ్రతరం చేస్తామని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలువురు బిజెపి నేతలు పాల్గొన్నారు.

## పేద యువతి వివాహానికి కాంగ్రెస్ నేత ఆర్థిక సాయం



రూ.25 వేల ఆర్థిక సాయం అందజేస్తున్న బోయపల్లి రాఘవేందర్‌రెడ్డి

**సరూర్‌నగర్, నవంబర్ 25 ప్రభాతవార్త:** బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని అల్మాస్‌గూడ పాత గ్రామానికి చెందిన పేద దళిత యువతి వివాహానికి ఎఐసిసి విచార్ విభాగ్ కో-ఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్‌రెడ్డి రూ.25 వేల ఆర్థిక సాయం అందించారు. స్థానిక గ్రామస్తులైన పేద కుటుంబానికి చెందిన గండి నర్సింహ, స్వర్గీయ గండి కమలమ్మల పెద్ద కుమార్తె ప్రియాంక వివాహానికి అండగా నిలిచే సదుద్దేశ్యంతో రాఘవేందర్‌రెడ్డి వారి నివాసానికి వెళ్ళి ఆర్థిక సాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో అల్మాస్‌గూడ సీనియర్ కాంగ్రెస్ బిసి నాయకుడు దిండు శ్రీనివాస్‌గౌడ్‌తో పాటు దర్శన్ పాల్గొన్నారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం : పారిజాత



క్రీడా పోటీల ప్రారంభోత్సవంలో పాల్గొన్న మాజీ మేయర్ పారిజాత, మీర్‌పేట్ ఇన్స్‌పెక్టర్ శంకర్ నాయక్ తదితరులు

**సరూర్‌నగర్, నవంబర్ 25 ప్రభాతవార్త:** క్రీడలతో శారీరకంగా మానసికంగా చురుకుగా ఉంటారని బడంగ్‌పేట్ కార్పొరేషన్ మాజీ మేయర్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి అన్నారు. కార్పొరేషన్ లోని బడంగ్‌పేట్ దావూద్‌ఖాన్‌గూడలోనున్న సిరిపురం యాదయ్య మున్సిపల్ గ్రౌండ్‌లో మంగళవారం స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో దాదాపు 40 పాఠశాలల నుండి ఎంపిక చేసిన విద్యార్థులకు ఖోఖో, కబడ్డీ తదితర ఆటల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఆమె క్రీడాకారులతో కరచాలనం చేసి అభినందించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే క్రీడల్లో రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మీర్‌పేట్ ఇన్స్‌పెక్టర్ శంకర్‌కుమార్ నాయక్, ఎస్ఐ సారంగపాణి, మాజీ కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్‌రెడ్డి, నాయకులు రాళ్ళగూడెం శ్రీనివాస్‌రెడ్డి, బొల్లపల్లి కుమార్, సూర్ణగంటి విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ స్ఫూర్తిగా పేదల ఆరోగ్యానికి ప్రాధాన్యతనివ్వాలి



సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేస్తున్న నాదర్‌గుల్ మాజీ సర్పంచ్ మర్రి హన్మంత్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి కందాడి శ్రీరాంరెడ్డి

**సరూర్‌నగర్, నవంబర్ 25 ప్రభాతవార్త:**

పేదల వైద్యానికి సిఎం రిలీఫ్ ఫండ్ ఆసరా అవుతున్నదని సీనియర్ కాంగ్రెస్ నాయకులు నాదర్‌గుల్ మాజీ సర్పంచ్ మర్రి హన్మంత్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి కందాడి శ్రీరాంరెడ్డిలు అన్నారు. గ్రామానికి సంబంధించిన రావుల వినోద, మోతకాని అశోక్‌లకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను మంగళవారం వారి ఇళ్ళకే వెళ్ళి అందజేశారు. ఈ సందర్భంగా హన్మంత్‌రెడ్డి, శ్రీరాంరెడ్డిలు మాట్లాడుతూ నాడు సిఎంగా వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పగ్గాలు చేపట్టిన తర్వాత పేదల వైద్యానికి పెద్ద పీట వేశారని గుర్తు చేశారు. వైఎస్ఆర్ స్ఫూర్తిగా పేదల ఆరోగ్యానికి పాలకులు ప్రాధాన్యతనివ్వాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పుట్టగళ్ళ జగన్, బంగారి అశోక్, యాతం మహేందర్, యూత్ కాంగ్రెస్ నాయకుడు వల్లపు సుభాన్ యాదవ్ పాల్గొన్నారు.